


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 15 | ఆదివారం 2 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 15 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 2 SUNDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా



న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది" అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

## హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది: సీఎం చంద్రబాబు

### అన్నమయ్య జిల్లాలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన: మోటకట్ల గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోల అందజేత: ప్రజావేదిక సభలో ప్రసంగం



అమరావతి :ఏపీ ముఖ్యమంత్రి ఇవాళ అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్ల నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

## బడ్జెట్-2025: ధరలు పెరిగేవి... ధరలు తగ్గేవి ఇవే...!



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక ఈ బడ్జెట్ లో కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వం ప్రకటించిన పన్ను మినహాయింపులు... అలాగే ఎగుమతి, దిగుమతులపై సుంకాల మార్పులతో పలు వస్తువుల ధరలు ప్రభావితం కానున్నాయి. దాంతో పలు వస్తువుల ధరలు పెరుగుతాయి. మరికొన్నింటి ధరలు తగ్గుతాయి. వాటి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.

2వ పేజీలో

## గతంలో పవన్ ఏమన్నాడో ఓసారి గుర్తుచేసుకుందాం: రోజా



అమరావతి:నేడు కేంద్ర బడ్జెట్ ప్రకటించిన నేపథ్యంలో, ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా స్పందించారు. ఆమె డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు.గతంలో వైసీపీ ఎంపీలను ఉద్దేశించి పవన్ కల్యాణ్ ఏమన్నాడో ఓసారి గుర్తుచేసుకుందాం అంటూ రోజా ట్వీట్ చేశారు. "రెండు కారం ముద్దలు తినండి... మరో రెండు కారం ముద్దలు ఒంటికి పూసుకుని పౌరుషం తెచ్చుకుని కేంద్రాన్ని నిలదీయండి అని పవన్ అన్నారు. అప్పట్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో ఉంది. అయినప్పటికీ కూడా వైసీపీ ఎంపీలు ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటాలు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విభజన హామీలు... మొదలైన వాటిపై డిమాండ్ చేస్తూనే వచ్చారు. అయితే, ఇప్పుడు ఏపీకి చెందిన టీడీపీ, జనసేన పార్టీల ఎంపీల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం ఊతకర్రల సాయంతో నడుస్తోంది. మరి, గతంలో చెప్పిన మాటలనే పవన్ కల్యాణ్ ఇప్పుడెందుకు చెప్పలేక పోతున్నాడు?" అంటూ రోజా ప్రశ్నించారు.

## జగన్ ప్రజల్లోకి వస్తారు... పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమరావతి: వైసీపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క వైసీపీ నేత, కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాలతో కలిసి ముందుకు సాగాలని చెప్పారు. పార్టీ గురించి భయపడాల్సిన అవసరం లేదని... ప్రతిపక్షంలో ఉన్నామని నిరాశ చెందవద్దని... మనకు 46 శాతం ఓటింగ్ వచ్చిందని అన్నారు. త్వరలోనే జగన్ ప్రజల్లోకి వస్తారని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత జగన్ దని చెప్పారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ... ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. కరోనా సమయంలో చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్ లోని ఇంటికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెద్దిరెడ్డి చెప్పారు. ప్రజల తరపున పోరాటం చేయాలని... జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాలని అన్నారు.

## ఆందోళనలు చేయాల్సింది మా వాళ్లే: సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



అమరావతి: ఈ నెల 5వ తేదీన వైసీపీ ధర్నాకు పిలుపునివ్వడంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆందోళనలు చేయాల్సింది వాళ్లు (వైసీపీ) కాదని, వ్యవస్థలను సర్వనాశనం చేసిన వైసీపీ సర్కారు పాపాలపై ధర్నాలు చేయాల్సింది తామేనని అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిన వైసీపీ ధర్నాల పేరుతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థులకు బకాయిలు పెట్టి పోయి ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారని ప్రశ్నించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి ులను విడుదల చేసిందని చెప్పారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థకు సంబంధించి అసర్ (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదిక వైసీపీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి అద్దం పడుతోందని అన్నారు. నారా లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నారన్నారు. ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా ఏ1, ఏ2లతో పాటు అంతా తామై వ్యవహరించిన ఆ నలుగురిలో ఎవరిపైనా చర్యలు లేవని మా వాళ్లు (టీడీపీ) ధర్నా చేయాలం టున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఇంకా తెర వెనుక నుంచి వాళ్లే పెత్తనం చేస్తున్నారని వస్తున్న వార్తలు చూసి మా కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురవుతున్నారన్నారు. వైసీపీ మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వారి పాపాలకు ఫలితం అనుభవించేలా శిక్షలు పడాలని మేమే రోడ్డెక్కాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు పెరట్లో పింక్ డైమండ్ ఉందని చెప్పిన రోజే విజయసాయిరెడ్డి కాలర్ పట్టుకుని ఎత్తి బొక్కలో వేసుండాల్సిం దంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామికి పింక్ డైమండ్ అనేదే లేదని జగన్ రెడ్డి సొంత మనిషి ధర్మారెడ్డి ప్రకటించారని అన్నారు. వైసీపీ పాలనలో చంద్రబా బు నుంచి కార్యకర్త వరకు నరకం అనుభవించారన్నారు. ల్యాండ్ రికార్డులు ఇష్టారాజ్యంగా మార్చేయడంతో ప్రతి ఒక్కరూ బాధితులుగా మిగిలారని పేర్కొన్నారు. పుంగనూరులో పెద్దిరెడ్డి నుంచి విశాఖలో విజయసాయిరెడ్డి వరకు ఎక్కడ చూసినా భూదందాలే జరిగాయని ఆరోపించారు. అధికారంలో ఎవరైనా ఉండొచ్చు.. ప్రజల సొత్తును కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. కానీ వాళ్లే అక్రమాలు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. మైనింగ్, రెవెన్యూ తదితర కీలకశాఖల్లో బ్యాక్ డోర్ ఎంట్రీ ఇచ్చి దోపిడీకి పాల్పడిన వారు రక్షించబడు తుండటాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతు న్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏ1, ఏ2 నుంచి ఆ నలుగురితో పాటు వైసీపీ ఐదేళ్ల పాలనలో దోపిడీలు, దుర్మార్గాలు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకూడదని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటు న్నారని సోమిరెడ్డి అన్నారు.

## మధ్యతరగతికి మరింత ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్ ఉంది: రామ్మోహన్ నాయుడు



అమరావతి: కేంద్ర బడ్జెట్ చాలా గొప్పగా ఉందని కేంద్ర విమాన యాన మంత్రి రామ్మో హన్ నాయుడు అన్నారు. రూ. 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపును ఇవ్వడం చరిత్రాత్మకమని ప్రశ ంసిం చారు. దీనివల్ల మధ్య తరగతికి మరింత ప్రయోజనం కలుగు తుందని చెప్పారు. పార్టీలకు అతీతంగా బడ్జెట్ ను స్వాగతిం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. గురజాడ అప్పారావు మాటలతో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించడం తెలుగు వార ందరికీ గర్వకారణమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించుకోలేదని విమర్శించారు. ఈ మిషన్ కింద చేపట్టే పనుల గడువు ముగుస్తుండటంతో... గడువు పొడిగించాలని చంద్రబాబు కోరారని... దీంతో మిషన్ పనులను 2028 వరకు పొడిగించారని తెలిపారు. దీని వల్ల రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగు నీరు అందించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఎంఎస్ఎంఈలకు బడ్జెట్ లో ప్రాధాన్యతను కల్పించడం, ఉడాన్ పథకాన్ని మరో 10 ఏళ్లు పొడిగించడం గొప్ప విషయాలని అన్నారు.

## ఈసారి కడప జిల్లాలో మహానాడు నిర్వహిస్తున్నాం... డేట్లు ఫిక్స్ చేశాం: అచ్చెన్నాయుడు



అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని ఈసారి కడపలో నిర్వహిం చాలని నిర్ణయించారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పొలిట్ బ్యూరోలో తీసుకున్న నిర్ణయాలను పార్టీ సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో వెల్లడిం చారు. ఈ ఏడాది తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని కడప జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించాలని పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మహానాడు తేదీలను ఖరారు చేసినట్లు చెప్పారు. మే 27, 28 తేదీల్లో మహానాడు తీర్మానాలు, 29న భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మహానాడులో జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబును ఎన్నుకుంటామని వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయించామని తెలిపారు. వైసీపీ పెట్టిన అక్రమ కేసులను నిర్ణీత కాలపరిమితిలో ఎత్తివేసేలా చూడాలని నిర్ణయించామని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా వారికి చెల్లించాల్సిన మొత్తం .. భూమి రూపంలో ఇచ్చేలా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగ్గిన పది శాతం రిజర్వేషన్ కోటా పునరుద్ధరణకు చట్టపరమైన అంశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. జూన్ లోగా సూపర్ సిక్స్‌లోని మరో మూడు హామీలు అమల్లోకి తెస్తున్నామని తెలిపారు. 'తల్లికి వందనం' నిధులు విడుదల చేసి వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. రైతులకు 'అన్నదాత సుఖీభవ', వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామని చెప్పారు. పొలిట్ బ్యూరోలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీపై చర్చించామని, ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# ఎస్టీ కాలనిలో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలి



కర్లపాలెం,ఫిబ్రవరి 01 రాయల్ జర్నలిజంకర్లపాలెం మండలం పాతనందయపాలెం ఎస్టీ కాలనిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.తహశీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు లు ప్రజలను స్థానికంగా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. స్థానికులు దేవాలయ నిర్మాణంకు ప్రభుత్వం కేటాయించిన కమ్యునల్ స్థలముకు సర్వే నిర్వహించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీలోని కొన్ని గృహాలకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ శివ నాగరాజు,మహిళా పోలీస్ ఆనందకు మారి, హుస్సేన్ ,అట్ల సురేంద్రరెడ్డి,రైటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.


# కర్లపాలెం పాఠశాలను సందర్శించిన ఏపీసి



కర్లపాలెం,ఫిబ్రవరి 01 రాయల్ జర్నలిజం నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని బాపట్ల సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం నాగిరెడ్డి అన్నారు. శనివారం కర్లపాలెం మండలంలో కొత్తనందా యపాలెం ప్రాథమిక పాఠశాలను మరి యు స్థానిక అంగనవాడి కేంద్రము ను ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రికా ర్డులు రిజిస్టర్ పరిశీలించి విద్యార్థుల విద్యా స్థాయిని అడిగి తెలుసుకున్నారు మరి యు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలిం చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే నైతిక ,సాంకేతిక విద్యపట్ల పూర్తి అవగాహన కలిపించాలన్నారు . ఆయన వెంట బాపట్ల సమగ్ర శిక్ష ఏ ఎం ఓ బి మోజేషు,మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజిని,సి ఆర్ పి లు లక్ష్మి, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



బాపట్ల,ఫిబ్రవరి 01 ( రాయల్ జర్నలిజం ) ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం తప్పనిసరని బాపట్ల పట్టణ ఎస్సై చంద్రావతి అన్నారు. శనివారం బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని ద్విచక్ర వాహనదారులకు తెలిపారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్. సీట్ బెల్ట్ ధరించి ప్రయాణం చేయాలని, మితి మీరిన వేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు గురి కావద్దని, ఆటోలలో పరిమితి మించి పాసింజర్లు ఎక్కించుకుంటాం ప్రమాదకరమని, అధిక లోడు తగ్గించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు మానవత్వంతో స్పందించి ప్రతి ఒక్కరూ 108 కి ఫోన్ చేసి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉన్నదని, హెల్మెట్ వాడి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడు కోవాల న్నారు..డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠినంగా చర్యలు ఉంటాయ న్నారు.మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రులు పై కేసు నమోదు చేస్తామని ఎస్సై చంద్రావతి తెలిపారు. ఈ హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా 29 వ విగ్రహ ప్రతిష్ట వేడుకలు



బాపట్ల,ఫిబ్రవరి 01 ( డెల్టా దర్బార్ ) బాపట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో బాబా విగ్రహం ప్రతిష్ట జరిగి 29 సంవత్సరాలు అయిన సందర్భంగా శనివారం నుంచి ఈ నెల 19వ తారీకు వరకు భిక్షాటన కార్యక్రమం జరుగుతుందని, ఈనెల 13వ తారీకు నుంచి 20వ తారీకు వరకు స్వామివారికి కార్యక్రమాలు ఉంటాయని, ఈ నెల 20వ తేదీ ఉదయం స్వామివారికి అఖండ దీపా స్థాపన స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దంపతులచే ప్రారంభిం చబడతాయని, అఖండ నామ సప్తాహం, కుంకుమార్చన, లలిత సహస్రనామం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష తులసీ దళార్చన, కర్పూర హారతి, ప్రత్యేక అభిషేకం, మధ్యాహ్న హారతి, నారాయణ సేవ (అన్నసంతర్పణ ) బాబా నగరోత్సవం, అఖండ నామ సప్తాహం జరుగునని బాపట్ల శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి సభ్యులు తెలియ జేశా రు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలి

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి



బాపట్ల,ఫిబ్రవరి 01రాయల్ జర్నలిజం36 వ జాతీయ రహదారి భద్రత మాసం ఉత్సవాలలో భాగంగా శనివారం బాపట్ల పట్టణంలో ని శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు రోడ్ సేఫ్టీపై వాహన చోదకులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా రహదారి ప్రమాదాలు జరగడానికి కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి బాపట్ల మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్. సీట్ బెల్ట్ ధరించి ప్రయాణం చేయాలని, మితి మీరిన వేగం ప్రమా దకరమని మ ద్యం సేవించి వాహ నాలు నడిపి ప్రమా దాలు గురి కావద్దని, ఆటో లలో పరిమితి మించి పాసింజర్లు ఎక్కించుకుంటాం ప్రమాద కరమని, అధిక లోడు తగ్గించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు మానవ త్వంతో స్పందించి ప్రతి ఒక్కరూ 108 కి ఫోన్ చేసి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉన్నదని, రోడ్డు ప్రమాదంలో గాయ పడిన వారిని ఆసుపత్రి లో చేర్పించి వారి ప్రాణాలను కాపాడిన అట్లయితే. వారికి ప్రశంసా పత్రం తో పాటు ఐదు వేల రూపాయల నగదును ప్రభుత్వం అందజేస్తుందని ఆమె తెలిపారు. అవగాహన కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.



# ఎఫ్ ఆర్టీఐ కేలండర్ ఆవిష్కరణ

## సహచట్టాలను ప్రజలకు తెలియ జేయాలి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల,ఫిబ్రవరి 01 రాయల్ జర్నలిజం సమాచార హక్కు చట్టాలను ప్రజలకు తెలియ చేయాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. శనివారం తన కార్యలయంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ చట్టాలతో కూడిన కేలండర్ ను వర్మ ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఎఫ్ ఆర్టీఐ కేలండర్ లో పొందుపర్చిన చట్టాలను గురించి ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ ప్రజలు చట్టాలు తెలుసుకోవటం ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఎఫ్ ఆర్టీఐ కమిటీ విదానాన్ని, నీతి నిజాయితీ గా సత్ ప్రవర్తనతో తమ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పని చేస్తారని ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మద్దిబోయిన అమృత్ రాజ్, పట్టణ అధ్యక్షులు కాకి హెబెల్, పట్టణ మహిళా అధ్యక్షులు కోమరోలు అమృత లతో పాటు పట్టణ టీడీపీ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

# పట్టణములో కనిపించని రహదారులు

## పార్కింగ్ సదుపాయం లేకుండా బ్యాంకులకు పర్మిషన్ ఇస్తున్నది ఎవరు...?



బాపట్ల,ఫిబ్రవరి 01రాయల్ జర్నలిజం బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెచ్చు మీరుతోంది. రథంబజార్ రోడ్డును విస్తరించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోగా మరింత తీవ్రమైనట్లుగా కనిపిస్తుంది. రథంబజార్ సెంటర్ లోని ఓ బ్యాంకు వద్ద కొందరు తమ ద్విచక్ర వాహనాలను రహదారి మధ్యలో పార్కింగ్ చేశారు. దీనితో ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. ఈ ప్రాంతంలో నివాసం ఉండేవారు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు కనీసం ఆటో వెళ్లే పరిస్థితి కూడా లేదు. పాదచారులు సైతం ఇబ్బంది పడుతున్నారు..... పార్కింగ్ సదుపాయం లేకుండా ప్రధాన రహదారుల్లో వాణిజ్య భవనాలకు అనుమతులు ఇస్తున్న మున్సిపల్ అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలని పట్టణ ప్రజల అభిప్రాయపడుతున్నారు.

# బడ్జెట్లో ఏపీకి వరాల జల్లు కురిపించిన కేంద్రం

## ప్రగతిశీల బడ్జెట్ అని హర్షం వ్యక్తం చేసిన చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



చిత్తూరు,ఫిబ్రవరి 01 రాయల్ జర్నలిజం కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెం టులో ప్రవేశపెట్టిన 2025-బడ్జెట్ ప్రగతి శీల బడ్జెట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొని యాడారు. నూతన ఏడాదిలో ఈ బడ్జె ట్లో ఆంధ్రప్రదేశ్కు.., మోదీ సర్కార్ వరా లు జల్లు కురిపించడం పై హర్ష వ్యక్తం చేశారు. రాష్ట్రానికి గేమ్ ఛేంజర్గా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం అంచనాలను సవరిం చేం దుకు కేంద్రం ఎట్టకేలకు ఆమోదం తెలిపిందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.... గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించినట్లు పేర్కొన్నారు.

విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పినట్లు వెల్లడించారు.

మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులను ఇవ్వడం అభినందనీయం అన్నారు.

**ఏపీకి ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే...**

పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు,
విశాఖ స్టీల్కు రూ.3,295 కోట్లు,
విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు,జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు,
ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు,లెర్నింగ్ ట్రాన్స్ఫార్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు,
ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు,ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు 2025 -ఆర్థిక బడ్జెట్లో కేటాయింపులు జరపడం ఆంధ్రప్రదేశ్ పై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన వివరించారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం

**భీమవరం పట్టణంలో అమలుకు కట్టుదిట్టమైన చర్యలు...**

**'ప్లాస్టిక్ వద్దు బ్రో " క్యాంపెయిన్ కి శ్రీకారం**

**ప్లాస్టిక్ నిషేధంపై భీమవరం అంబేద్కర్ చౌక్ నందు అవగాహన మానవహారం నిర్వహణ...**

**ప్రజలు ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలి...**



భీమవరం: ఫిబ్రవరి 1:ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణం నందు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించి, అమలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం భీమవరం పట్టణం అంబేద్కర్ చౌక్ నందు ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన మానవహారంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత భారతీయ విద్యా భవన్, డి.ఎన్.ఆర్ కళాశాల ఎన్సిసి క్యాడెట్లు, ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినిలు, వార్డు సచివాల యాలు, మెప్మా, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మానవ మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధంపై సందేశాన్ని అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి అందరి చేత ప్లాస్టిక్ నిషేధం పై సందేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి "ప్లాస్టిక్ వద్దు బ్రో" క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని, ఇప్పటికే పలుమార్లు ప్రకటనల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా



ప్లాస్టిక్ నిషేధం అమలుకు సహకరించాలని, ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాతో పాటు, నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అమలుకు శ్రీకారం చుట్టి వాటర్ బాటిల్స్, ప్లేట్స్, టీ కప్స్ స్టీల్ వస్తువులను వినియోగించడం జరుగుతుం దన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, వేడుకల్లో, హెూటల్స్ లో స్టీల్ ఐటమ్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడి రోడ్లు, కాలువలలో వేయడం వలన జంతువులకు, ప్రజలకు, వాతావరణానికి తీవ్ర హాని చేస్తున్నాయని, క్యాన్సర్ కు కారణం అవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, వాటర్ బాటిల్స్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని గట్టిగా నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక్క నెలను అమలు చేస్తే మార్పు అనేది దానంతట అదే వస్తుందని, మార్పు అనేది మన వద్దనుండే ప్రారంభం అవ్వాలన్నారు. ఈరోజు మానవ హారంలో పాల్గొన్న చిన్నారులు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలియజేయాలన్నారు. మానవహా రంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ టి.త్రినాధరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి




వెంకటరాజు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, మునిసిపల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు కోరారు..



ఫిబ్రవరి 1: శనివారం స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 11 వ తారీఖున నామినేషన్లు పరిశీలన ఉంటుందని,13 వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 27 న పోలింగ్, పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు.ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కాగా ఎ అర్ వో లు గా ఆయా జిల్లాల డీఆర్వోఓ వ్యవహరిస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాలో 3,15,261మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 1,83,734 మంది, స్త్రీలు 1,31,507 మంది ఉన్నారని, 20 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని ఆయనకు తెలిపా.రు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలో 440 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజ జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 4664 మంది ఓటర్లు ఉన్నారని, తూర్పుగోదావరి జిల్లాలో20 పోలింగ్ కేంద్రాలు 64441 మంది ఓటర్లు , ఏలూరు జిల్లాలో 62 పోలింగ్ కేంద్రాలు 43692 మంది ఓటర్లు , కాకినాడ జిల్లాలో 96 పోలింగ్ కేంద్రాలు 70343 మంది ఓటర్లు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 95 పోలింగ్ కేంద్రాలు 64327 మంది ఓటర్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 93 పోలింగ్ కేంద్రాలు 69884 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈనెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఏలూరు కలెక్టర్ కార్యాలయంలోని క ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి కె .కృష్ణ మోహన్ , బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ఎస్ .అప్పారావు, భారతీయ జనతా పార్టీ నుండి సిహెచ్ రమేష్ బాబు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (%ఎ%) పార్టీ నుండి పి.. వీరబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి బి. జయ ప్రకాష్, తెలుగుదేశం పార్టీ నుండి జి.సాయిబాబా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్ .వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నుండి అడబాల వీర వెంకట సత్యనారాయణ, ఎన్నికల సెక్షన్ సూపరిన్డెంట్ జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ అవగాహన ర్యాలీ




భీమవరం పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం మరియు వాడకంపై అమలు




జరుగుతున్న నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి సాయంత్రం 3 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జిల్లా కలెక్టర్ మరియు పురపాలక సంఘ ప్రత్యేక అధికారి%డ% జాయింట్ కలెక్టర్ వార్ల ఆధ్వర్యంలో పురపాలక సంఘ కమిషనర్, మునిసిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా మరియు స్వయం సహాయక బృందాల సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు మరియు విద్యార్థినీ విద్యార్థులతో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అఖండ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలి అనంతరం మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణ పరిరక్షణ పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది.




# దుంపగడప వివి గిరి కళాశాల ఆధ్వర్యంలో చేతి వృత్తులపై అవగాహన సదస్సు




ఆకివీడు.: చేతి వృత్తుల పని వారు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల కళాకారులను తయారు చేసే ఉద్దేశంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 నుండి 45 సంవత్సరాల లోపు యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కూడా కల్పిస్తుందని దుంపగడప వివి గిరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత అన్నారు. శనివారం ఉదయం ఆకివీడువి కన్వెన్షన్ హాల్లో 18 రకాల చేతి వృత్తులపై యువతీ యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మంగపతి రాజు, స్టేట్ బ్యాంకు మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, డీపీఎంయు ఉదయ్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ చేతివృత్తులు అంతరించిపో కుండా భజన పథకం ప్రవేశపెట్టారని దానిని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుంటూ, వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయపడాలని కోరారు. విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్ తో పాటు బ్యాంకు రుణాలు కూడా అందిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా శిక్షణ అనంతరం 4 వేలు, 15వేలు విలువచేసే టూల్ కిట్టు అన్ని ఇస్తామన్నారు. డాక్టర్ బలరాం ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి చేతి వృత్తుల వారు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అటువంటి వృత్తి అంతరించిపోకుండా ప్రభుత్వ సహకా రంతో యువతీ యువకులు చేతివృత్తులు నేర్చుకోవాలని కోరారు. స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పట్నాల శేషగిరి మాట్లాడుతూ చేతి వృత్తుల పనివార లకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.కార్యక్రమం లో ధనరాజు ,ఆదాము,రాంబాబు,తాపీ, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, టైలరింగ్, దోబీ, వృత్తుల వారు,కాలేజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్-2025: ధరలు పెరిగేవి... ధరలు తగ్గేవి ఇవే...!

(మొదటి పేజీ తరువాయి)

ధరలు తగ్గేవి:

క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులు
ప్రాణాలను రక్షించే మందులు
ఫ్రోజెన్ చేపలు
ఎలక్ట్రిక్ వాహనాలు
చేపల పేస్ట్
తోలు వస్తువులు
క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
12 కీలకమైన ఖనిజాలు
ఓపెన్ సెల్
భారతదేశంలో తయారైన దుస్తులు
మొబైల్ ఫోన్లు
వైద్య పరికరాలు
ఎల్‌సీడీ, ఎల్‌ఈడీ టీవీలు

ధరలు పెరిగేవి..

ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
సిగరెట్లు

**ఆదాయపు పన్నుపై బడ్జెట్ లో కీలక ప్రకటన.. పరిమితి పెంచిన కేంద్రం**

బడ్జెట్ లో వేతన జీవులకు కేంద్రం భారీ ఊరట కల్పించింది. మధ్యతరగతి ప్రజలకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచింది. రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పించింది. టీడీఎస్ పై వడ్డీ ఆదాయంపై ప్రస్తుతం ఉన్న రూ.50 వేల పరిమితిని రూ. లక్షకు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించింది. అద్దె ద్వారా వృద్ధులు పొందే ఆదాయంపై ప్రస్తుతం ఉన్న రూ.2.4 లక్షల పరిమితిని రూ. 6 లక్షలకు పెంచింది.
రూ. 12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. కొత్త పన్ను విధానంలో ఈ మినహాయింపును వర్తింపజేస్తామని తెలిపారు. దీనికి స్టాండర్డ్ డిడక్షన్ కూడా కలుపుకుంటే మరో రూ.75 వేల వరకు పన్ను మినహాయింపు పెరగనుంది. మొత్తంగా రూ.12.75 లక్షల వార్షికాదాయం వరకు ఆదాయపు పన్ను మినహాయింపు లభించనుంది.

కొత్త పన్ను శ్లాబులు..

రూ. 4 లక్షల వరకు - పన్ను లేదు
రూ.4 నుంచి 8 లక్షల వరకు - 5%
రూ.8 నుంచి 12 లక్షల వరకు - 10%
రూ.12 నుంచి 16 లక్షల వరకు - 15%
రూ.16 నుంచి 20 లక్షల వరకు - 20%
రూ.20 నుంచి 24 లక్షల వరకు - 25%
రూ.24 లక్షల పైన 30 శాతం

**బడ్జెట్ లో ఏపీకి 23 వేల కోట్లు ?**

**పోలవరం టూ వైజాగ్ స్టీల్..!**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2025-26లో ఆంధ్రప్రదేశ్ కూ భారీగానే కేటాయింపులు దక్కాయి. రాష్ట్రానికి చెందిన పలు కీలక ప్రాజెక్టులకు ఆర్థికమంత్రి తన బడ్జెట్ లో బాగానే కేటాయింపులు చేశారు. అయితే బడ్జెట్ ప్రసంగంలో మాత్రం వీటిపై ప్రకటనలు చేయలేదు. ఇవన్నీ ఇప్పటికే కొనసాగుతున్న ప్రాజెక్టులు కావడంతో వీటికి ఇచ్చిన కేటాయింపుల్ని ఆ తర్వాత ఆర్థిక శాఖ నోట్ రూపంలో విడుదల చేసింది.ఏపీకి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టుతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖపట్నం పోర్టు, మరికొన్ని పెండింగ్ పనులకు ఈసారి బడ్జెట్ లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిధుల కేటాయింపు చేసారు. ఇందులో ఒక్క పోలవరం ప్రాజెక్టుకే 18 వేల కోట్ల వరకూ దక్కాయి. వీటిలో పోలవరం ప్రాజెక్టుకు రూ.5936 కోట్లు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంట్ రూపంలో మరో రూ.12157 కోట్లు ఇవ్వనున్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.3295 కోట్లు, విశాఖపట్నం పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించారు.మరోవైపు రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు రూ.186 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కు రూ.375 కోట్లు, రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి మరో రూ.240 కోట్ల నిధులు బడ్జెట్ లో కేటాయించారు. అలాగే ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజెక్టు రెండో దశకు రూ.242.50 కోట్ల సాయం అందించాలని కేంద్రం బడ్జెట్ లో నిర్ణయించింది. ఇలా పలు రూపాల్లో ఏపీకి దాదాపు రూ.23 వేల కోట్ల నిధులు అందిం చేందుకు కేంద్రం బడ్జెట్లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిని లాబీయింగ్ ద్వారా కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిన బాధ్యత మన ఎంపీలదే.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జనసేన పార్టీ కార్యాలయంలో ప్రేమ జంటకు పెళ్లి.. నేతలు వాళ్లను పిలిచి మరీ, ఏం జరిగిందంటే!

అమరావతి :జనసేనపార్టీ కార్యాలయంలో వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఓ జంట నాలుగేళ్లుగా ప్రేమించుకుం టోంది.. పెద్దలు పెళ్లికి అంగీకరించలేదు. ఏం చేయాలో తెలియక వారిద్దరు జనసేన పార్టీ నేత చంద్రశేఖర్ దగ్గరకు వెళ్లారు. వెంటనే ఆయన ఇరువర్గాల నుంచి పెద్దల్ని పిలిచి మాట్లాడారు.. ఎలాంటి వివాదం లేకుండా పెళ్లికి ఒప్పించారు. జనసేన పార్టీ కార్యాలయంలోనే ఘనంగా పెళ్లి వేడుక జరిపించారు.ఓ జంట కొద్దిరోజులుగా ఈ జంట ప్రేమించుకుంటోంది.. ఇద్దరూ మేజర్లు కాగా, పెద్దలు పెళ్లికి ఒప్పుకోలేదు. ఇద్దరికి ఏం చేయాలో తెలియని పరిస్థితి.. అప్పుడు ఓ ఆలోచన వచ్చింది.. జనసేన పార్టీ కార్యాలయం వేదికగా ప్రేమజంట ఒక్కటైంది. రామచంద్రపురం మండలం ఓదూరుకు చెందిన తాతపూడి రాజు, క్రాంతి భవానిలు గత నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమను పెద్దలు ఒప్పుకోలేదు.. పెళ్లికి నిరాకరించారు. ఈ జంట వివాహ బంధంతో ఒక్కటవ్వాలని భావించారు.రాజు, క్రాంతి భవానిలు రామచంద్రాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్‌ను కలిసి వారి సమస్యను చెప్పారు. తాము ప్రేమించుకుంటున్నామని.. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు వివరించారు. పెద్దలు తమ పెళ్లికి అంగీకరించడం లేదని.. తమకు న్యాయం చేయాలని కోరారు. పోలిశెట్టి చంద్రశేఖర్ వారిద్దరి గురించి వివరాలు తెలుసుకుని వెంటనే ఇరు కుటుంబాల వైపు నుంచి పెద్దల్ని పిలిపించారు. ఓదూరు నుంచి పెద్దలు వచ్చి గొడవలు జరగకుండా ఒప్పించారు. మొత్తానికి అందరూ ఒప్పుకోవడంతో రామచంద్రపురం జనసేన పార్టీ కార్యాలయంలో.. వేదమంత్రాల నడుమ రాజు క్రాంతి భవాని మెడలో తాళి కట్టారు. జనసేన పార్టీ నేత చొరవతో ఈ జంట ఒక్కటైంది.అన్నవరంలో బ్యాటరీ వాహనాలు అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు తీపికబురు. ఆలయం దగ్గర బ్యాటరీ వాహనాలు భక్తులకు అందుబాటులోకి వచ్చాయి.

# ఆంధ్రప్రదేశ్‌లో రూ.95 వేల కోట్లతో భారీ పరిశ్రమ.. ఆ జిల్లా రూపురేఖలు మారతాయి, కీలక నిర్ణయం



అమరావతి : ఏపీకి మరో భారీ పరిశ్రమ రాబోతోంది.. గతంలోనే కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగా.. ఎక్కడ ఏర్పాటు చేయాలో కూడా నిర్ణయించారు. తాజాగా ఆ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పరిశ్రమ ఏర్పాటుపై చర్చించారు. అక్కడ నిర్వహించాల్సిన సర్వే అంశాన్ని కంపెనీ ప్రతినిధులు ప్రస్తావించారు.. డిసెంబర్ నాటికి శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు తెలియజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడులపై ఫోకస్ పెట్టింది.. ఇటీవల దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు అండ్ టీమ్.. పెట్టుబడుల సదస్సులో పలు ప్రముఖ కంపెనీల అధినేతల్ని, ప్రతినిధులతో చర్చలు జరిపింది. అలాగే రాష్ట్రానికి రాబోతున్న పెట్టుబడులపైనా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్).. దాదాపు రూ.95 వేల కోట్ల వ్యయంతో దేశంలోనే అతి పెద్ద ఆయిల్ రిఫైనరీని నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఏర్పాటు చేయబోతున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు బీపీసీఎల్ ప్రతినిధులు మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.బీపీసీఎల్ రిఫైనరీకి సంబంధించిన అంశాలపై ప్రతినిధులు చంద్రబాబుతో చర్చించారు. రామాయపట్నంలో 6వేల ఎకరాల్లో ఈ రిఫైనరీని ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రిఫైనరీ నిర్మాణానికి అటవీశాఖ, పర్యావరణశాఖల నుంచి అనుమతులు రావాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర పర్యావరణశాఖ ఆరు నెలల పాటూ సర్వే నిర్వహిస్తుందని బీపీసీఎల్ ప్రతినిధులు తెలిపారు. ఈ సర్వే మార్చి నెలలో ప్రారంభమై ఆగస్టు నెలకు పూర్తయే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత కేంద్ర అటవీ,పర్యావరణశాఖ అనుమతులు ఇస్తుంది అంటున్నారు.ఈ భారీ రిఫైనరీకి కేంద్రం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కాబట్టి అటవీ పర్యావరణ అనుమతుల్లో ఎలాంటి ప్రతికూలత ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీపీసీఎల్ రిఫైనరీకి ఈ ఏడాది డిసెంబరులో శంకుస్థాపన ఉండే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతినిధులు సంకేతాలు ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి రిపోర్టును సమర్పించాలని చంద్రబాబు బీపీసీఎల్ ప్రతినిధులను కోరారు. ఈ మేరకు త్వరలోనే రిపోర్టును అందజేస్తామని చెప్పారు. ఈ భారీ రిఫైనరీని సౌదీ ప్రభుత్వ రంగ సంస్థ సౌదీ ఆరాంకో భాగస్వామ్యంతో బీపీసీఎల్ ఏర్పాటు చేస్తుండగా.. ఈ రిఫైనరీకి దాదాపు రూ.95 వేల కోట్ల వ్యయం అవసరమని అంచనా వేశారు. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఏర్పాటు చేయబోయే బీపీసీఎల్ ఆయిల్, పెట్రో కెమికల్ రిఫైనరీ దేశంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఇటీవల సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ఏపీలో భూముల రిజిస్ట్రేషన్ విలువల్లో మార్పులు.. అక్కడ పెరిగాయి, ఈ జిల్లాల్లో తగ్గాయి



అమరావతి :ఏపీలో భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో మార్పులు, చేర్పులు జరిగాయి. సగటున 20 శాతం రిజిస్ట్రేషన్ విలువలు పెరగ్గా.. కొన్ని చోట్ల విలువలు పెరిగితే, మరికొన్ని చోట్ల తగ్గాయి. ఈ మేరకు రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ప్రకటన జారీ చేసింది. శనివారం నుంచి ఈ విలువలు అమల్లోకి వచ్చాయి. గత రెండు రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ కనిపిస్తోంది.. ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది.ఆంధ్రప్రదేశ్‌లో భూముల రిజిస్ట్రేన్ విలువల్లో మార్పులు, చేర్పులు జరిగాయి. శనివారం నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వచ్చాయి. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. పలు జిల్లాల్లో భూముల విలువలు తగ్గించగా.. మరికొన్ని జిల్లాల్లో పెరిగాయి.. ఇంకొన్ని చోట్ల యథాస్థితి కొనసాగింది. అయితే భూముల రిజిస్ట్రేషన్ విలువలు సగటున 20శాతం పెరిగాయి. ప్రభుత్వం ఈ భూముల విలువల్ని నివాస స్థలాలు, వాణిజ్యంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల ప్రాతిపదికన సవరించింది. ఇవాళ ఉదయం 10 గంటల నుంచి తీవస్త్రఅర్‌తీఘ-అశీఅ.ఖజూ.స్త్ర.శీఙ.ఱఅ వెబ్ సైట్‌లో వివరాలు అందుబాటులోకి వచ్చాయి. 'రాష్ట్రవ్యాప్తంగా 16,997 గ్రామాల్లో 9,054 వార్డుల్లో భూముల విలువ సవరణ.. 68 గ్రామాలకు సంబంధించి ఎలాంటి మార్పులు, చేర్పులు చేయలేదు. 158 గ్రామాలు, 145 వార్డుల్లో భూములు విలువ తగ్గించాము' అని రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ తెలిపింది. తాజాగా సవరణ చేస్తూ రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ప్రకటన జారీ చేసింది.ఉదాహరణకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొత్తగా రిజిస్ట్రేషన్ విలువల్ని పరిశీలిస్తే.. గుంటూరు జిల్లాలో కొన్నిచోట్ల అధికంగా ఉన్న విలువలను తగ్గించామని చెబుతోంది ప్రభుత్వం. విజయవాడ విషయానికి వస్తే.. 3% నుంచి 9% వరకు విలువలు పెరిగాయి అటున్నారు. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెరగ్గా.. అనకాపల్లిలో విలువల్ని యథాతథంగా ఉంచారు. మిగిలిన జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో 24% నుంచి 32% వరకు విలువల్ని పెంచారు. కాకినాడలో కొన్ని ప్రాంతాలలో ధరలు తగ్గాయి.. ఏలూరు జిల్లాలో ఈ విలువలు 15% నుంచి 15% వరకు పెరిగాయి. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ, ప్రకాశం జిల్లాల్లోనూ విలువల్ని పెంచారు.శనివారం నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని.. జనాలు ముందే అలర్ట్ అయ్యారు. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. రెండు రోజుల్లో (గురు, శుక్రవారాలు) కలిపి సుమారు రూ.220 కోట్ల వరకు రిజిస్ట్రేషన్ ఛార్జీల రూపంలో వచ్చాయని చెబుతున్నారు. ఈ మేరకు రెండు రోజులుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సర్వర్లపై ఒత్తిడి పెరగడంతో.. రిజిస్ట్రేషన్‌లు కూడా కాస్త ఆలస్యం అయ్యాయి. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో శుక్రవారం అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగాయి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ధరలు పెంచుతామని సంకేతాలు ఇవ్వడంతో.. నెల రోజుల నుంచి ఈ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. కాకపోతే గురువారం, శుక్రవారం మాత్రం భారీగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ విలువలుపెరిగితే.. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచడం లేదని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# తిరుమల, తిరుపతి స్థానిక కోటా దర్శనాల్లో మార్పు.. టీటీడీ కీలక ప్రకటన

తిరుపతి: టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల, తిరుపతి స్థానిక కోటా దర్శనాల్లో మార్పు చేసింది. ఈ నెల 4న రథసప్తమి ఉండటంతో స్థానిక కోటా దర్శనాల్లో మార్పులు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. ఈ విషయాన్ని గమనించాలని టీటీడీ భక్తులకు సూచించింది. ఈ నెల 4న బదులుగా ఈ నెల 11న భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఈ మేరకు ఈ నెల 9న టోకెనల్లు జారీ చేయబోతున్నట్లు తెలిపారు.తిరుమల, తిరుపతి స్థానిక కోటా దర్శనాల్లో మార్పు చేసింది టీటీడీ. ప్రతినెలా మొదటి మంగళవారం తిరుమల, తిరుపతి స్థానికులకు టీటీడీ కల్పిస్తున్న స్థానిక కోటా దర్శనాల్లో ఫిబ్రవరి నెలకు సంబంధించి స్వల్ప మార్పు చేసింది. ఈ నెల మొదటి మంగళవారమైన 4వ తేదీ రథసప్తమి పర్వదినం కావడంతో భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండో మంగళవారమైన 11వ తేదీకి స్థానిక కోటా దర్శనాలను మార్పు చేశారు. ఈ మేరకు తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. స్థానికులు ఈ మార్పును గమనించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.తిరుమల మాడ వీధుల్లో ఫిబ్రవరి 4న రథసప్తమి సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో జె శ్యామల రావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, ఇంఛార్జ్ సీవీఎస్వో శ్రీ మణికంఠ చందోలుతో కలిసి శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. తిరుమల మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం వేసిన గ్యాలరీల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ, అత్యవసర గేట్లను పరిశీలించారు. అలాగే చలువ పందిళ్లను, భక్తులు నడిచే సమయంలో వేడి లేకుండా వైట్ పెయింట్ తదితర ఏర్పాట్లపై ఆరా తీశారు. పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా గ్యాలరీలలోని భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసేలా ప్రకటనలు ఇవ్వాలని అధికారులకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశించాక వారికి కావాల్సిన అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను క్రమం తప్పకుండా అందించాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులు సౌకర్యవంతంగా శ్రీవారి వాహన సేవలను వీక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మరోవైపు టీటీడీ ఈవో జె శ్యామలరావు గాలిగోపురం, 7వ మైలులో ఆకస్మిక తనిఖీ చేశారు. గాలి గోపురం దగ్గర వైద్యులు, మందుల లభ్యతను ఆయన పరిశీలించారు. ఆ తర్వాత 7వ మైలు వద్ద ఉన్న తినుబండారాల సమీపంలోని ప్రాంగణాల శుభ్రతను కూడా ఆయన తనిఖీ చేశారు. పక్కనే ఉన్న కొన్ని దుకాణాల లైసెన్స్‌లను కూడా తనిఖీ చేశారు.'ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్ వద్ద జనవరి 23 నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాలో టీటీడీ తరఫున శ్రీవారి నమూనా



ఆలయంలో భక్తులకు విశేష సేవలు అందిస్తున్న టీటీడీ అర్చకులు, అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. మహా కుంభమేళాలో దాదాపు 250 మందికి పైగా టిటిడి ఉద్యోగులు సేవలు అందిస్తున్నారు. రోజుకు సరాసరి పది వేలకు పైగా శ్రీవారి నమూనా ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారు. తిరుమల తరహాలో శ్రీవారి కైంకర్యాలను, ప్రసాదాలు పంపిణీ చేస్తున్నార.. ప్రయాగ రాజ్ లో భక్తుల నుంచి ప్రశంసలు వచ్చాయి' అంటూ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటన విడుదల చేశారు.

# ముగ్గురు రైతుల పెద్దమనసు.. ఊరి ప్రజల కోసం భూమి దానం

అనంతపురం : జిల్లాలో రైతులు ఊరి బాగు కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తమ గ్రామంలో ప్రజల ఇబ్బందుల్ని గమనించి తమ సొంత భూమిని దానం చేశారు. కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైంది. అయితే సరైన భవనాలు, వసతులు లేకపోవడంతో డాక్టర్లు అందుబాటులో లేరు. దీంతో స్థానికులు ఇబ్బందిపడుతున్నారు.. అందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణం కోసం తమ భూమిని దానం చేశారు.అనంతపురం జిల్లాలో ముగ్గురు రైతులు పెద్ద మనసు చాటుకున్నారు. సొంత ఊరిలో ప్రభుత్వ ఆస్పత్రి కోసం భూమిని ధానం చేశారు. కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు భవనాలు నిర్మించడం కోసం మల్లికార్జున, లక్ష్మీకాంత్, బాదపల్లెప్పలు తమ సొంత భూమి 1.50 ఎకరాలను దానంగా ఇచ్చారు. ఈ ముగ్గురు రైతులు స్థానిక టీడీపీ నేత, వైద్యాధికారితో కలిసి తహసీల్దార్ శ్రీనివాసులుకు భూమి ఇస్తున్నట్లుగా అంగీకార పత్రాలను అందజేశారు.వాస్తవానికి ఎనుములదొడ్డిలో రెండేళ్ల క్రితం ప్రభుత్వం కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని మంజూరు చేసింది. ఈ మేరకు ఇద్దరు వైద్యులను నియమించగా.. అయితే అక్కడ సరైన వసతులు లేవని డాక్టర్లు కుందుర్పి మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఆ గ్రామానికి చెందిన రోగులు, గర్భిణులు వైద్యం కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ఈ మేరకు వారందరి సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని తాము సొంత భూమిని.. ఆరోగ్య కేంద్రానికి నూతన భవనాలు నిర్మించేందుకు దానంగా ఇచ్చామన్నారు. తమ భూమికి సంబంధించిన అంగీకార పత్రాన్ని ఆమోదించి, త్వరితగతిన భవనాలు నిర్మించాలని తహసీల్దార్‌ను ముగ్గురు రైతులు కోరారు. ప్రజల వైద్యం అందించే ఆస్పత్రులు కావడంతో తాము భూమి ఇచ్చేందుకు ముందుకు వచ్చామన్నారు.

# శ్రీశైలంలో హైదరాబాద్ గోల్డెన్‌మెన్ సందడి..

అమరావతి : శ్రీశైలంలో హైదరాబాద్‌కు చెందిన గోల్డ్‌మెన్ సందడి చేశారు. మల్లన్న దర్శనానికి వచ్చిన విజయ్‌ను చూసేందుకు భక్తులు ఆసక్తికనబరిచారు. విజయ్ ఒంటిపై ఉన్న బంంగారాన్ని చూసి అవాక్కయ్యారు. విజయ్ గతంలో తిరుమలలో కూడా సందడి చేశారు. మరోవైపు శ్రీశైలం మల్లన్నకు భారీగా ఆదాయం సమకూరింది.. రూ.2,59,68,400 ఆదాయం వచ్చిందిన ఆలయ ఈవో తెలిపారు. వీటిలో బంగారం, వెండితో పాటుగా విదేశీ కరెన్సీ కూడా ఆదాయంలో ఉంది.నంద్యాల జిల్లా ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో గోల్డ్‌మెన్ సందడి చేశారు. హైదరాబాద్‌కు చెందిన గోల్డ్‌మెన్ కొండా విజయ్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. విజయ్ ఒంటిపై సుమారు ఐదు కేజీల బరువు ఉన్న బంగారు ఆభరణాలు ఉన్నాయి. కంఠాభరణాలు, పెద్ద గొలుసులు, చేతికి కడియాలు, వేళ్లకు ఉంగరాలు ధరించారు.. మల్లన్న దర్శనానికి వచ్చిన విజయ్‌ను భక్తులు ఆసక్తిగా చూశారు.మరోవైపు శ్రీశైల మల్లన్న హుండీకి భారీగా ఆదాయం సమకూరింది. దేవస్థానం పరిధిలోని చంద్రావతి కళ్యాణ మండపంలో సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్ల నడుమ ఈ హుండీలను లెక్కించగా..



రూ.2,59,68,400 ఆదాయం సమకూరింది. డబ్బులతో పాటుగా 64.20 గ్రాముల బంగారం, 3.17కేజీల వెండి.. విదేశీ కరెన్సీని భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. యూఏఈ దిర్హామ్స్ -1090, ఇందులో యూఎస్ఏ డాలర్లు -590, ఆస్ట్రేలియా డాలర్లు -240, చైనా యువాన్స్ -100, యూకే పౌండ్స్ -45, రష్యా రూబెల్స్ 30, మలేసియా లింగిట్స్ -23, సింగపూర్ డాలర్లు -14, కెనడా డాలర్లు -10, సౌదీ అరేబియా రియాల్స్ 5, యూరోప్ -5, కువైట్ దినార్స్ 2, ఖత్తార్ రియాల్ 1 ఉన్నాయి. జనవరి 9 నుంచి 30వ వరకు భక్తులు ఈ కానుకల్ని సమర్పించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమవుతోంది. భక్తులు భారీగా తరలివస్తారనే అంచనాలతో తగిన విధంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వసతిగదులు, ప్రసాదం కౌంటర్లు, క్యూ లైన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భద్రతకు సంబంధించి శ్రీశైలంలో ఆలయ పరిసరాల్లోని కీలక ప్రదేశాల్లో 20 డ్రోన్లు, వందకు పైగా నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల రద్దీ, తోపులాటలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మే ఐ హెల్ప్ యు కేంద్రాలను ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్నా రు. మొత్తం 2,540 మంది పోలీసులతో పాటు అదనంగా మరో 500 మంది వాలంటీర్లు విధుల్లో ఉండనున్నారు.బస్సుల్ని నిలిపేందుకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. ఏపీ నుంచి వచ్చే బస్సులకు పాతాళగంగ సమీపంలో.. తెలంగాణవి నందిసర్కిల్ దగ్గర.. కర్ణాటక బస్సులు లింగురోడ్డు దగ్గర నిలిపేందుకు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# కేన్సర్ వ్యాధిగ్రస్తులకు కేంద్రం భారీ ఉపశమనం

అమరావతి : వార్షిక బడ్జెట్ పార్లమెంట్ ఉభయ సభల ముందుకు వచ్చింది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు ఇవి. సరిగ్గా ఈ ఉదయం 11 గంటలకు తన బడ్జెట్ ప్రసంగాన్ని ఆరంభించారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్.ఊహించినట్టే- బిహార్‌కు భారీ నజరానా ప్రకటించారు. అక్కడ మకనా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మకానా పండించే రైతులు ఎక్కువగా ఉండే రాష్ట్రం అది. దీన్ని తమ రాష్ట్రంలో నెలకొల్పాలంటూ చాలాకాలంగా బిహారీలు డిమాండ్ చేస్తూ వస్తోన్నారు. దీని పట్ల ఆమె సానుకూలంగా స్పందించారు.ప్రాణాంతక వ్యాధుల బారిన పడ్డ వారికి భారీ ఉపశమనాన్ని ప్రకటించారు నిర్మల సీతారామన్. కేన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వాళ్లకు ఊరట కల్పించారు. ఆయా వ్యాధుల కోసం వినియోగించే మందులు, మెడిసిన్లు, ఇతర డ్రగ్స్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని తొలగించనున్నట్లు వెల్లడించారు.కేన్సర్ సహా మొత్తం 36 రకాల దీర్ఘకాలిక వ్యాధులు ఇందులో ఉన్నాయి. ఇదివరకే కొన్ని ప్రాణాంతక వ్యాధులను నయం చేయడానికి వినియోగించే మెడిసిన్లకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీని మినహాయించింది కేంద్ర ప్రభుత్వం. ఇప్పుడు తాజాగా ఈ జాబితాలో మరో 36 రకాల జబ్బులను చేర్చినట్లు నిర్మల సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు.దీనివల్ల వైద్య చికిత్సలో వినియోగించే మెడిసిన్లు, ఇతర డ్రగ్స్ కొనుగోలు భారం కొంత మేర తగ్గుతుంది. 10 సంవత్సరాల పాటు ఈ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు కొనసాగుతుంది. ఆ తరువాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా దీన్ని కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

## మళ్లీ జిల్లాల పునర్విభజన - ఉద్యోగుల సీపీఎస్ పై కీలక నిర్ణయం..!




అమరావతి : ఏపీలో మరోసారి జిల్లాల పునర్విభజన దిశగా కసరత్తు జరుగుతోంది. ఎన్నికల సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటు దిశగా ఇచ్చిన హామీల అమలు పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. అదే విధంగా ఉద్యోగులకు సీపీఎస్ పైన ఫోకస్ చేసింది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పాత్రికేయులు వంటివారి పై మోపిన అక్రమ కేసులపై పరిశీలన జరిపి ఎత్తివేయాలని నిర్ణయించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపు పైన ప్రభుత్వం కార్యాచరణ ఖరారు చేసింది.

పథకాల అమలు

టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా సూపర్ సిక్స్ హామీలను జూన్ లోగా అమలు చేయాలని నిర్ణయించారు. అన్నదాత సుఖీభవ నిధులను మూడు విడతలుగా జమ చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ సమావేశంలో చంద్రబాబు కీలక అంశాలను పార్టీ నేతలకు వివరించారు. ప్రఖ్యాత కిమ్స్ ఆస్పత్రి అమరావతిలో మెడికల్ కళాశాల, డీమ్డ్ మెడి కల్ యూనివర్సిటీ పెట్టడానికి ముందుకొ చ్చిందని సీఎం చెప్పారు. టీడీపీ కార్యకర్తలు, నాయకుల కు సంబంధించి వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లులు త్వరగా చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ హయాంలో వేధింపులు.. హత్యల పై ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నారు.

సీపీఎస్ హామీపై

ఇంఛార్జ్ మంత్రులకు కొత్త బాధ్యతలను ఖరారు చేసారు. అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన భూములన్నీ ప్రభుత్వ అధీనంలోకి వచ్చినందువల్ల వాటిని విక్రయించి డబ్బులు పంచే బదులు ఆ భూములనే బాధితులకు పంపిణీ చేయడంపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. సౌర విద్యుత్‌ను అందుబా టులోకి తేవడం ద్వారా ఈ ఏడాది కరెంటు కొనుగోలు ఖర్చును యూనిట్‌కు 35 పైసల వరకు తగ్గించడానికి ప్రయత్నించాలనే చర్చ జరిగింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఉద్యోగుల పింఛను పథకం(సీపీఎస్)పై పరిశీలన జరిపి వారికి వీలైనంత వరకూ పాత పింఛనుతో సమానంగా కొత్త పింఛను వచ్చే మార్గాలు అన్వేషించాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయం తీసుకున్నారు. పార్టీ మహానాడు ఈ సారి కడపలో నిర్వహించాలని నిర్ణయించారు.

జిల్లాల పునర్విభజన

మహానాడులోగా పార్టీ కమిటీల ఎన్నికలు పూర్తి చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ సమావేశంలో కీలక మైన జిల్లాల పునర్విభజన పైనా చర్చ జరిగింది. ఎన్నికల ప్రచారంలో మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా, పోలవరం ముంపు మండలాలు కలిపి జిల్లా ఏర్పాటుకు ఇచ్చిన హామీల అమలు పై ఆలోచన చేయాలని నిర్ణయించారు. అదే విధంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో పెట్టడం, మదనపల్లె మరీ దూరం కావడంపైనా పరిశీలనకు నిర్ణయించారు. డోన్ కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కోరారు. దీంతో, త్వరలోనే ఈ ప్రతిపాదనల ఆమోదం దిశగా కసరత్తు ప్రారంభించే అవకాశం ఉంది. కూటమి పార్టీల్లో వైసీపీ నేతల చేరిక విషయంలో కూటమి పార్టీలతో చర్చిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## పొలంలో నీటి కోసం పదిసార్లు బోరు వేసిన రైతు.. తీరా పదకొండోసారి వేయగా..

అమరావతి :పొలాలకు నీళ్లు కావాలన్నా, ఇంటి అవసరాలకు నీరు కావాలన్నా బోర్లు తవ్వి మోటార్లు బిగించడం సర్వసాధారణం. అయితే బోరు వేసిన ప్రతిచోటా, ప్రతిసారీ నీరు పడుతుందా అంటే చెప్పలేం. బోరు వెయ్యగానే నీరుపడింది అంటే అదృష్టమనే చెప్పాలి. ఎందుకంటే రాను రానూ భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయనే హెచ్చరికలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నీళ్లు పడటం కొంచెం కష్టమే. అయితే ఓ రైతు నీటి కోసం 10 సార్లు ప్రయత్నించినా ఫలించలేదు. అయినా ఎక్కడో ఆశ అతన్ని మరోసారి ప్రయత్నించేలా చేసింది. ఎట్టకేలకు గంగమ్మ కరుణించింది. మోటారు వేయకుండానే సహజసిద్ధంగా పాతాళ గంగమ్మ ఉబికి వస్తోంది.శ్రీ సత్యసాయి జిల్లా, ఓబుల దేవర చెరువు మండలం వెంకటాపురం పంచాయతీ, పాలేనివారి పల్లిలో రైతు గంగరాజు పొలంలో బోరుబావి ఎండిపోయింది. లక్షలు ఖర్చుపెట్టి 10సార్లు బోర్లు వేయించాడు రైతు. చివరికి అప్పల పాలైపోయాడు. అయినా అతనిలో ఆశ చావలేవు. చివరిగా మరోసారి ప్రయత్నిద్దామని పదకొండోసారి బోరు వేయించాడు. వెయ్యి అడుగుల్లో బోరువేసిన నీళ్లు పడని ఈ రోజుల్లో బోరు వేయగానే పాతాళగంగ ఉప్పొంగింది. మోటారు ఆన్ చేయకుండానే నీళ్లు బోరుబావిలో పొంగి పొంగిపొర్లుతున్నాయి. గంగరాజు తనకున్న నాలుగు ఎకరాల్లో సాగు చేసుకునేందుకు నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడేవాడు. చివరకు అప్పు చేసి బోరు వేయించాడు. ఒక్కసారిగా నీరు ఉబికి రావడంతో గంగరాజు ఆనందానికి అవధుల్లేవు. ఇన్నాళ్లకు గంగమ్మ కరుణించిందంటూ సంతోషం వ్యక్తం చేశాడు. ఆనందంతో గంగమ్మకు పూజలు చేశాడు. గంగరాజు కష్టం ఫలించి బోరుబావిలో నీళ్లు పడటంతో ఇతర రైతులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు కీలక ప్రతిపాదనలు - మోదీ లెక్కే వేరు..!



అమరావతి : కేంద్ర బడ్జెట్ లో ఏపీకి దక్కేదేంటి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ పద్దులు సిద్ధమయ్యాయి. నేడు ప్రవేశ పెట్టే 2025-26 బడ్జెట్ పైన సీఎం చంద్రబాబు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఏపీకి కావాల్సిన సాయం పైన ప్రధాని, నిర్మలా సీతారామన్ కు వినతు లు సమర్పించారు. కేంద్రలో భాగస్వామిగా ఉండటంతో ఏపీకి ప్రాధాన్యత దక్కుతుందనే భావన తో కూటమి నేతలు ఉన్నారు. దీంతో, ఏపీ ప్రభుత్వం ఈ బడ్జెట్ రాష్ట్రానికి చేసే కేటాయింపుల పైన భారీ అంచనాలతో కనిపిస్తోంది. మరి.. బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయి..

**ఏపీ ప్రభుత్వం అంచనాలు**

ఏపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ కేటాయింపుల పైన భారీ అంచనాలతో ఉంది. కేంద్ర బడ్జెట్ లో ఏపీ కి సంబంధించిన కేటాయింపుల పైన మధ్యాహ్నం పూర్తి స్థాయి సమాచారం ఇవ్వాలని ఏపీ ఆర్థిక శాఖ అధికారులకు ప్రభుత్వం సూచించింది. 2024 ఎన్నికల తరువాత కేంద్రం - రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే ఉండటంతో... ఈ సారి కేటాయింపులు పెరుగుతాయని భావిస్తున్నారు. కొంత కాలంగా ఏపీ విషయంలో కేంద్రం కీలక అంశాల్లో సానుకూలంగా స్పంది స్తోంది. దీంతో, బడ్జెట్ లో కేటాయింపుల పైన తాము కోరిన విధంగా కేటాయింపులు ఉంటాయని అంచనా వేస్తోంది. అందు లో భాగంగా నదుల అనుసంధానం, టెక్స్టైల్స్ పార్కుల ఏర్పాటుకు తోడ్పాటు ఉంటుందని భావిస్తోంది.

**పూర్వోదయ పథకం**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఆర్థిక మంత్రి కేశవ్ ఢిల్లీలో జరిగిన సమావేశంలో పలు అంశాలను ప్రతిపాదించారు. నదుల అనుసంధానానికి సాయం చేయాలని కోరారు. 2024-25 బడ్జెట్‌లో బిహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి కేంద్రం పూర్వోదయ ప్రాజెక్టును ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ. కోస్తాం ధ్ర తుఫాన్లతో, రాయలసీమ ప్రాంతం కరువు తో ఇబ్బంది పడే అంశాలను వివరించారు. రాష్ట్ర విభజన వల్ల కూడా మాకు నష్టం వాటిల్లిందని లెక్కలతో చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో పూర్వో దయ ప్రాజెక్టులో ఉన్న ఏపీకి కేంద్ర ప్రాయోజిత పథకాలన్నింటిలో 90 శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలని ప్రతిపాదించారు.

**కేంద్రానికి ప్రతిపాదనలు**

అదే విధంగా ఏపీలో రోడ్లు, రేవులు, విమానాశ్రయాల నిర్మాణానికి సాయం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు. పీపీపీ ప్రాజెక్టులన్నింటికీ వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) భరించాలని కేశవ్ అభ్యర్థించారు. విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్రమే వీజీఎఫ్ భరించాలని ఏపీ ప్రభుత్వం కోరుకుంటోంది. అదే విధంగా ప్రతిపాదించిన జిల్లాలకు జల్‌జీవన్ మిషన్, ఇతర ఇరిగేషన్ పథకాల ద్వారా కేంద్రం 90 శాతం, రాష్ట్ర 10 శాతం నిష్పత్తిలో నిధులు అందించాలని కోరారు. ఏఐ, ఏవియేషన్ యూనివర్సిటీ, పునరుత్పాదక శక్తి వనరులపై పరిశోధన లు చేసే విశ్వవిద్యాలయాలకు ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ.100 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలి అని ప్రభుత్వం ప్రతిపాదించింది.

## తల్లికి వందనం, రైతు భరోసా నిధుల జమ ముహూర్తం ప్రకటించిన చంద్రబాబు..!



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. పథకాల అమలు ముహూర్తం ఖరారు చేసారు. సూపర్ సిక్స్ లో ప్రధానమైన మూడు పథకాలను జూన్ లోగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నారు. కాగా, మత్స్యకారుల నిధుల అమలుకు సిద్దమయ్యారు. మంత్రులంతా ప్రతీ వారం నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

పథకాల అమలు : టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక అంశాల పైన చర్చ జరిగింది. పథకాల అమలు గురించి క్షేత్ర స్థాయి రిపోర్టును సమావేశంలో ప్రస్తావించారు. దీంతో, జూన్ లోగానే ప్రధానమైన మూడు పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. 2014-19 మధ్య జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా.. పక్కాగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందు లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత-సుఖీభవ పథకాలు ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవకి కేంద్రం 6 వేల రూపాయలు ఇచ్చినా మిగిలిన 14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో 20 వేలు చెల్లిద్దామని చంద్రబాబు ప్రతిపాదించారు.

రైతుల ఖాతాల్లో నిధులు : దీంతో, ఫిబ్రవరిలో కేంద్రం పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన తరువాత మూడు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 14 వేలను రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అదే విధంగా తల్లికి వందనంలో భాగంగా చదువుకునే పిల్లలు ఉన్న తల్లుల ఖాతాల్లో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే నిధుల జమ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పథకం అర్హుల లెక్కలు ఖరారు పైన కసరత్తు జరుగుతోంది. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉగాది నుంచి అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం అమలు దిశగా అధికారులు పూర్తి నివేదిక సమర్పించారు. ఆర్థికంగా భారం పైన చర్చించారు.

చంద్రబాబు సూచనలు : ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు కోసం ఆర్టీసీ నుంచి వచ్చిన కొత్త బస్సులు..సిబ్బంది అంశం పైనా ప్రభుత్వం ఫోకస్ చేసింది. యువతకు నిరుద్యోగ భృతి అంశం పైన చర్చకు వచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేస్తామని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది. ఇక..రెండు నెలల్లో మత్స్యకారులకు డబ్బులు చెల్లిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. ఇక, కీలకమైన బనకచర్ల ప్రాజెక్టు నిధులు పీపీపీ మోడల్?లో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కాంట్రాక్టర్లు 50 శాతం పెట్టుకునేలా ప్రణాళికలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఏడు నెలల పాలనలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు.. పెట్టుబడి ఒప్పందాల గురించి మంత్రులు.. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని

## ప్రధాని మోదీకి పవన్ స్పెషల్ రిక్వెస్ట్..!



అమరావతి : బడ్జెట్ 2025పై ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అనేక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. రాష్ట్రానికి ఈ బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయా అనే చర్చ పెరిగింది. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఉండటంతో, గతంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది బడ్జెట్‌లో ఏపీ అమరావతి కొత్త రైల్వే లైన్‌కి కొంత నిధులు కేటాయించారు. కానీ ఈసారి మాత్రం ప్రత్యేకంగా అమరావతి రైల్వే లైన్‌కు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించనున్నట్లు తెలుస్తోంది.

**పవన్ కళ్యాణ్ కూడా..**

ఈ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు పెద్ద మొత్తంలో నిధులు అవసరం. ఆ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ బడ్జెట్‌లో దీనికి పెద్ద నిధులు కేటాయించే అవకాశం ఉంది. అంతేకాకుండా దశాబ్దానికి పైగా పూర్తికాని కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్‌కి కూడా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉంది. గతంలో ఈ ప్రాజెక్టు పురోగతిని గమనించి, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రవాణా వ్యవస్థను మెరుగుపడనుంది.

**ఎన్డీయే ప్రభుత్వంపై అంచనాలు**

ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఉండడంతో, ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో అవసరమైన ప్రాజెక్టుల పైన అధిక ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. కేంద్రంతో మంచి సంబంధాలు ఉన్న పార్టీలు, ముఖ్యంగా టీడీపీ, బీజేపీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరింత శ్రద్ధ పెడతాయన్న సంకేతాలు ఉన్నాయి. ఈ బడ్జెట్‌లో ఇప్పటికే కొన్ని కీలక ప్రాజెక్టులకు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు అంచనాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రానికి మరింత అభివృద్ధి, ఆర్థిక సవాళ్ల నుంచి ఉప శమనం కలుగుతుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు ఏపీకి ఈ బడ్జెట్ నుంచి ఎంత ప్రయోజనం కలగుతుందో అనేది ఓ వైపు రాజకీయంగా, మరోవైపు ఆర్థిక రంగాలలో ఆసక్తిని పుట్టించే అంశంగా నిలిచింది.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Assessing efficacy and challenges of compensatory afforestation

With ecosystem at stake, the nation's approach to monetising and restoring nature demands careful evaluation and sustainable strategies write BKP Sinha and Arvind Kumar JhaCompensatory Afforestation (CA) relates to the mitigation of environmental damage caused by the diversion of forest land for non-forestry purposes and is a mandatory requirement for obtaining clearances under the Forest Conservation Act, 1980; now Van (Sanrakshanevam Samvardhan) Adhiniyam (VSSA) 1980 and Rules. The Government of India guidelines state that normally CA must be carried out on a suitable non-forest land equal to the forest area proposed for diversion and for minimizing the adverse impact on the micro-ecology, such land should be located as near as possible to the diverted area. If suitable non-forest land is unavailable, CA may be carried out on degraded forest land equal to twice the area of the diverted forest land. The unavailability of non-forest land in a district is certified by the District Collector and in the exceptional case of its unavailability in the whole state/union territory (UT), the chief secretary has to certify accordingly and CA land may be identified preferably in a neighbouring state/ UT.As regards CA, the Government of India guidelines of 2017 and 2019 emphasised compensation for loss of land by land and that of trees by trees.They indicate that at least 1000 plants are to be planted in one hectare and in case 1000 plants are not possible to be accommodated, the balance may be planted in some other government forest identified by the state government. The states having more than 75% forest cover, however, are exempted from the task of procuring non-forest land for CA. Their CA can be taken up in states with deficient forest land/cover. As regards size, lands smaller than 5 hectares can also be accepted for CA if it is contiguous to a wildlife conservation area like National Parks and Wildlife Sanctuaries.Area equivalence criterion often leads to an understanding that any forest can be equated with tree plantations of any kind but the concept of Net Present Value (NPV) is additionally used to calculate the worth of diverted forests by attaching a monetary value to a whole range of goods and services provided by them. This amount is recovered from the project proponent.The World Bank's 2002 strategy elaborates the NPV to include goods and services like wood and non-wood items, ecosystem services, support to wildlife, climate regulation, soil & water conservation and flood prevention, carbon sequestration, nutrient cycling, health support systems and non-material benefits which may be spiritual, inspirational, recreational, aesthetic, educational etc. Its value thus extends far beyond economics and considering the interest of different stakeholders, the values of different components may also vary, such as the cultural significance of a tree species versus its commercial value as timber.The January 2022 guidelines of the Ministry of Environment, Forest and Climate Change (MoEFCC) have clubbed the forests of India into six Eco-classes to realize NPV instead of diverted forest land. Out of them, class I includes Tropical Wet Evergreen Forests, Tropical Semi Evergreen Forests, and Tropical Moist Deciduous Forests, while class II contains Littoral and Swamp Forests.Interestingly, the per hectare value of NPV for both these classes has been kept the same, an equality that appears surprising.It is crucial to arrive at a monetized figure for a unit of Nature/biodiversity and ensure that investing in it will offset the loss caused by diversion. Simultaneous sustainable development of biodiversity is of course a formidable challenge. Accordingly, any oversimplification of biodiversity assessment can lead to inaccuracies and undermine genuine conservation efforts.The limitations faced in offsetting losses just through CA are amply covered by CAG reports. Unfortunately, the resource position at the world level also, despite the wrath of climate change being faced globally, shows an annual funding gap of about USD 700 billion in nature conservation. Against the above background, the proposed CA and NPV to mitigate the diversion of forest land in the "Holistic Development of Great Nicobar Island" (GNI) project is worth a look. The Rs72,000 crore investment will divert 130.75 sq. km. of forest land for infrastructure development that includes a trans-shipment port, an airport, a power plant, a defence base, an industrial park, and a township.The project involves the felling of an estimated one million trees with habitat destruction that would also impact the life, livelihood, and forest rights of the Shompen; a particularly vulnerable hunter-and-gatherer tribal group. The MoEFCC claims to have incorporated into the project some exemplary mitigation measures, including compensatory afforestation, into the project in compliance with the provisions of the VSSA 1980 while securing India's strategic national and defence interests.Out of the total CA area of 26,000 hectares, locating 24,354 hectares in Haryana is justified by highlighting that planting native species in arid landscapes and near urban areas is of greater ecological value. Talks are said to be on with the Madhya Pradesh government for situating the balanced CA area.The CA in Aravali's arid/semi-arid region, approximately 2,400 kilometres away, to compensate for the loss of pristine rainforests of Great Nicobar is a significant departure from the guideline regarding the positioning of CA land. Reportedly, the CA with ?3000 crore's investment is expected to be mostly a revival plan to improve the soil texture and fertility and to make stone boundary walls since the proposed area already has root stock requiring just protection and supplemental planting wherever required.Indicative of the natural limits imposed by edaphic, geographical, and climatic factors, the Forest Survey of India (FSI) 2021 report on forest status shows that the carbon stock per hectare in A&N forests is fourth highest in the country; next only to Himachal, Sikkim, and J&K while Haryana has the second lowest; next only to Delhi.This fact does raise questions regarding the possibility and efficacy of compensating adequately Nicobar's loss of carbon stock and biomass by investing CA money in Haryana. Considering the aspect of NPV, it is worth noting that Nicobar Island forests are more like that of Malaysia and Indonesia while the Andaman Islands' flora is more akin to the species found in Myanmar, Thailand, and Northeast India. FSI's rapid biodiversity assessment in A&N islands in 2018-19 found that shrubs and herbs together were more than double the number of trees. Many species found there do not occur in mainland India. The understory and emergent layers with profuse regeneration, herbs, and shrubs indicate a vibrant ecosystem wherein approximately half of the mammals, a third of the birds, a quarter of the reptiles, and over a tenth of flowering plants are endemic. A crucible for the habitat rights of the Shompen tribe notwithstanding, it is home to the endangered Nicobar Megapode and Leatherback Turtle, and has over twenty thousand coral reefs in its vicinity. In 1989. The UNESCO declared a significant portion of the island as a biosphere reserve. Despite such uniqueness, distinctive parameters, and ecological significance; its NPV per hectare is exactly equal to the forests in Eco-classes I and II. GIN is just one project.An in-depth analysis of forest land diversion cases can provide, in addition to actionable issues related to limitations and risks in offsetting just through the prevalent CA and NPV model, important insights into ways to minimize harm to Nature, redeemability of loss to forest ecosystems, correct determination of NPV, efficient investments in Nature recovery and restoration initiatives, handling of habitat rights of the primitive tribes and pre-agricultural communities, and regulations needed to ensure accountability.Nature's monetization and biodiversity markets are fast emerging as potential funding sources for conservation. Their effectiveness demands an honest valuation of diverted

# India's forest cover grows, but grim realities linger

While India's State of Forests Report highlights an increase in forest cover, it also raises concerns about troubling trends such as increase inforest fires and allegations of inflated data India's State of Forests Report (ISFR) 2023, a biennial report published by the Forest Survey of India (FSI) under the Union Ministry of Environment, Forest, and Climate Change is finally out after a delay of almost one year. The report is being hailed as a harbinger of good news as it announced an increase in India's forest and tree cover by 1,289 Sq.km. since 2021 reaching 25.17 per cent of the total geographical area in 2023, which puts India's forest cover at 7,15,342.61 sq.km. But the report also highlights some grim aspects of India's state of forests.In the recent past, the incidence of forest fires has disturbingly gone up, especially in the hill states. These fires have destroyed many hectares of dense forests thereby ruining fragile ecosystems and irreplaceable Himalayan biodiversity.The ISF report echoes the same and observes a sharp spike in forest fires especially in the mountain states of Himachal, Uttarakhand, and Jammu and Kashmir. The data collected using the Visible Infrared Imaging Radiometer Suite (VIIRS) presented in the report, showed that Himachal Pradesh witnessed an increase of forest fires by a stunning 1,339 per cent, while Jammu & Kashmir saw a rise in forest fire by a staggering 2,822 while Uttarakhand was relatively better off with 293 per cent rise in forest fire incidents. What the government was doing as the pristine forests turned to ashes, is a burning question.On the other hand, the report also highlighted the rapidly dwindling forest cover. Between 2003 and 2023, more than 24,000 sq km of dense forests — half the size of Punjab — have disappeared. More concerning is the fact that the loss has occurred in ecologically fragile zones such as the Western Ghats and The Nilgiris over the past decade. The Western Ghats recognised as UNESCO World Heritage Biodiversity Hotspot suffered an overall loss of 58.22 sq km in forest cover. On the other hand, the Nilgiris reported the steepest decline of 123 sq km. The report also showed a decrease of 327.30 sq km in forest cover in the north-eastern region. This irreplaceable loss of dense forests sadly was not seen as a wake-up call for the authorities even though the forest cover in the hill districts is just 40 per cent of their geographical area against the Forest Policy mandated 66.6 per cent. This is very alarming as the increased number of landslides and floods can be traced to the loss of forest cover in the hills. The maintenance of the soil health, ecological stability, and ability to counter landslides and floods depend on adequate forest cover in the hills.The biennial ISF report has since its inception in



1991 served as a reference point for the nation to assess its forest wealth and understand the problems plaguing India's afforestation efforts. But this year's report has been criticised by experts who have pointed out discrepancies and have labelled the data as "inflated."Several experts for instance have criticised the inclusion of bamboo plantations, coconut groves, and orchards among others as part of the forest cover, as these are agroforestry-related and make no meaningful contribution towards the environment.The experts opine that the inclusion of agroforest plantations such as rubber, eucalyptus, acacia and mango, coconut, areca nut and shade trees in tea and coffee plantations has led to the inflation in the tree canopy to 1,289 sq.km. But the reality is that these categories of trees are grown for commercial purposes and are harvested in time therefore not providing any ecological value for biodiversity, wildlife conservation or acting as effective carbon sinks. Moreover, the fact that the report does not establish a correlation between forest areas or areas designated as forests in government records and forest cover also adds to the problem.Additionally, the experts also observed that the report failed to comply with the Supreme Court order in the Lafarge case which called for digitisation of forest maps, geo-referencing of Recorded Forest Areas (RFA), and documentation of diverted forest lands. The absence of these elements weakens the report's credibility.Forest lands diverted for dams, roads, railways and other such permanent constructions over time are lost forever but are not deleted from records, thus inflating the figures. India lost 30,808 sq km of open and scrub forests alongside 14,073 sq km of moderately dense forests and 1,816 sq km of dense forests to 'non-forest' uses. By the looks of it, the ISF report 2023 seems to be in a hurry to increase forest cover in India. At least on paper. This could be to do with India's target of increasing its forest and tree cover which can absorb an additional amount of 2.5 billion to 3 billion tonnes of carbon dioxide equivalent by 2030.The government could have done well to ensure the presentation of accurate data that was based on actual tree census and not plantations, groves, and orchards. The government should have also removed those forest lands from its database that have been permanently diverted for non-forest purposes.The ISF report has immense significance for India as it is widely used as a primary information source by the central and state governments. Additionally, forestry professionals of State Forest Departments rely on the report for the effective discharge of their responsibilities. The inputs and data provided by this report regarding forest resources of India help in the evaluation and formulation of forest-related policies, programmes, and legislation. Given the crucial role played by the ISF report, the government must revisit the recent report and ensure that the questions and doubts raised by experts are effectively addressed. The onus is on the government to keep the trust intact by releasing reports based on robust and accurate data.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# The Transformative Power of Yoga

Hatha Yoga emphasises holistic well-being, nurturing the body, mind and spirit in harmonyHatha Yoga lays emphasis on the overall well-being of the body while nurturing the mind and spirit of the seeker. The bedrock of this yogic technique is strongly based on the traditional eight limbs of yoga as expounded by Patanjali in his Yoga Sutras. These are 10 quotes on yoga by Gurudev Sri Sri Ravi Shankar which help one to appreciate the depth of yoga.

1. “Like a flower bud, human life has the potential to blossom fully. Blossoming of human potential to fullness is yoga.”Yoga is a discipline that is both gentle and powerful for uniting body, breath and mind in awareness. It integrates elements from all the different paths of yoga where you get a glimpse of Raj Yoga, Ashtanga or Hatha Yoga, Karma Yoga, Bhakti Yoga as well Gnana Yoga making the yogic experience wholesome.

2. “Yoga brings knowledge, passion and action together.” Yoga is not just doing some body-twisting postures – it is experiencing the union of the body, mind and breath.

3. “Yoga is a study of life, study of your body, breath, mind, intellect, memory and ego; study of your inner faculties.” The practice of yoga has been known for centuries to produce benefits in the areas of health, mental clarity and spiritual connection.

4. “Withdraw your senses from the object to its source, then the union happens, then the yoga happens.” One must learn the correct way of doing asanas and pranayama.

5. “Peace is our very nature, and yoga leads you to inner peace.” Yoga teaches one how to pay attention to what one experiences inside and what is the state of mind. Declutter the mental chatter.

6. “The purpose of yoga is to stop suffering even before it arises.” Yoga is a holistic way of energising and integrating mind, body and spirit.

7. “Yoga is not just weight-loss programme; it is a science to make one feel lighter. It helps to lose the mental stuff of anger, jealousy, hatred, greed, etc.” During the Sri Sri Yoga basic programme that is taught in 10 to 12 hours at the Art of Living Retreat, certified teachers help to experience the real depth of yoga that brings benefits not just at the physical level but at the mental, emotional and spiritual level too.



8. “One of the rules of yoga is to cultivate the practice of being happy.” Everybody ultimately wants to be happy. But what is real happiness? The wise say that shifting gears from the pursuit of happiness to being happy makes happiness a journey rather than the destination, which is the key.

9. “The wisdom of yoga transforms one from arrogance to self-confidence; meekness to humility; from dependence to a realisation of interdependence.” One may wonder if yoga is a self-help programme. Taught at various levels, yoga programmes connect one with ancient wisdom and nourish one’s inner beauty as a human being.

10. “The wisdom of yoga transforms one from craving freedom to recognition of the ‘unboundedness’, from limited ownership to oneness with the whole.” Does it seem incredulous? But yes, this is indeed the real potential of yoga. Simple yogic postures, rejuvenating breathing techniques, and blissful meditations integrated with the invaluable ancient wisdom of yoga put one on the path of genuine life transformation. As a yoga explorer with over a decade and a half of experience, I can state that all fellow explorers can dive deeper and experience what it takes to be a real yogi (or yogini).

# Turning Canada’s crisis into India’s opportunity

India holds the potential to become a global talent powerhouse by addressing skill gaps and aligning training programs with international demandsFor years, Canada has been a top destination for Indians, especially Punjabis, seeking quality education and better employment opportunities. However, as Canada grapples with various socio-economic challenges, the situation has created a ripple effect with unforeseen opportunities for India. While the crisis in Canada poses significant concerns, it also presents a moment for introspection and action for India’s young workforce. India stands at a unique vantage point, with its burgeoning youth population and a growing demand for skilled workers across key sectors like IT, hospitality, transportation, beauty and wellness, and retail.

The current global workforce shortages highlight India’s potential to bridge these gaps while empowering its workforce to meet domestic and international demands.With over 65 per cent of its population under 35, India boasts one of the world’s youngest and most vibrant workforces.This demographic advantage positions the country as a potential global talent hub. However, the critical challenge lies in transforming this potential into a skilled, job-ready workforce .While India’s youth are ambitious and eager, many lack access to industry-relevant skills and training. Bridging this skills gap is crucial for ensuring employability and driving economic growth. Canada’s challenges serve as a wake-up call for India to accelerate its focus on skill development, especially in sectors that align with global demand.

Global Demand Beyond Canada

While Canada’s crisis has brought attention to the workforce, opportunities extend far beyond North America. Countries in Europe, as well as South Asian nations like Taiwan and Vietnam, are also facing workforce gaps and require skilled, hardworking individuals.With its demographic advantage and growing focus on skill development, India is well-positioned to fill these gaps. By aligning training programs with the specific needs of these markets, India can cement its reputation as a global supplier of talent. Bridging the Skills Gap with Policy Support India has already made strides in skill development through initiatives like Skill India, Digital India, and the National Skill Development Mission. However, these efforts must be scaled and aligned with global standards to capitalise on emerging opportunities, and the private sector truly should be able to design certification programmes that meet international benchmarks. Hands-on training, internships, and industry-specific curricula ensure that Indian workers are both employable and competitive globally. Equitable access to skill development programmes is critical. Government subsidies, partnerships with educational institutions, and digital learning platforms can make high-quality training accessible even in rural areas. Technology can be a game-changer in India’s skill development journey. Online learning platforms, virtual reality simulations, and AI-driven personalised training modules can revolutionise how skills are imparted.These tools make training accessible to even the country’s remotest corners, enabling millions to participate in the economic mainstream.Skill development should focus on employment and fostering entrepreneurship. For instance, a trained beauty and wellness professional could start a salon, or a logistics expert could launch a delivery service. With mentorship and financial support, such ventures can create jobs and spur regional economic growth.

Key Sectors with Growing Opportunities

1. Information Technology (IT):

India’s IT sector is already a global



leader, but the rapid advancements in artificial intelligence, cloud computing, and cyber security require a highly skilled workforce. As digital transformation reshapes industries worldwide, there is a pressing need for talent proficient in emerging technologies. Training programmes should focus on data analytics, AI applications, and cyber security protocols to meet global standards.

2. Hospitality and Tourism:

With increasing international and domestic travel, the hospitality and tourism sectors demand professionals with strong soft skills, cultural competence, and customer service excellence. Vocational training in these areas, coupled with language enhancement programs, can help Indian youth secure lucrative positions both at home and abroad.

3. Transportation and Logistics:

The transportation industry is a vital economic pillar, requiring skilled personnel for logistics management, safety protocols, and infrastructure operations. By offering targeted training in these areas, India can create a workforce ready to address the growing demand in this sector.

4. Beauty and Wellness:


Often overlooked, the beauty and wellness industry has witnessed exponential growth globally. This sector offers immense opportunities, from cosmetology to spa therapies and holistic wellness. By blending traditional Indian practices with modern techniques, India can produce skilled professionals catering to diverse cultural needs worldwide.

5. Retail:

The rise of e-commerce and the evolution of traditional retail have created a demand for skilled workers in inventory management, customer relations, and digital marketing. Training programmes focused on these areas can help India’s youth tap into this dynamic sector.A Collaborative Effort Capitalising on these opportunities requires a coordinated effort between the government, private sector, and educational institutions. Policies should focus on creating industry partnerships, providing financial incentives for skill development, and ensuring that training programs are aligned with market demands.At the same time, private enterprises must invest in upskilling initiatives and collaborate with training institutes to design job-ready curricula. International partnerships can also be vital in providing Indian workers with exposure to global best practices.Seizing the Moment India’s youth stand at the cusp of a transformative moment. By equipping them with the right skills, the nation can address unemployment, meet global workforce demands, and drive economic growth. The current challenges faced by countries like Canada remind us of the interconnectedness of global economies and the opportunities that lie within crises. This is an opportunity for India to fill workforce shortages in other nations and elevate its standing as a global talent powerhouse. By focusing on skill development today, India can ensure a brighter, more prosperous tomorrow for its young generation and the nation.As the world navigates economic uncertainties, it is not the crises that define us but how we respond to them. This is a moment for India to turn challenges into opportunities and empower its youth to shine within the country and on the global stage.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM







## ఇది ఒక గెలుపేనా..? టీమిండియాపై ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఫైర్



టీమిండియా ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో ఐదు టీ20 సిరీస్ ఆడుతోంది. దీనిలో భాగంగానే మొదటి రెండు టీ20ల్లో టీమిండియా విజయం సాధించగా, మూడో టీ20లో ఇంగ్లాండ్ జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. కీలకమైన నాలుగో టీ20లో టీమిండియా ఘన విజయం సాధించింది.దీంతో మరో టీ20 మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సిరీస్‌ను కైవసం చేసుకుంది. పుణెలోని ఎంసీఏ స్టేడియంలో శుక్రవారం ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ హోరాహోరీగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 180 పరుగులు చేసింది.హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేల మెరుపు అర్ధ సెంచరీలతో ఇంగ్లండ్‌కు 181 పరుగుల టార్గెట్ విధించి ంది.ఇంగ్లాండ్ సైతం ధాటిగానే బ్యాటింగ్ ప్రారంభించింది.ఒకనొక సమయంలో ఇంగ్లాండ్ విజయం సాధించేలా కనిపించింది. 60 పరుగుల వరకు ఇంగ్లాండ్ ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా ఆడింది. ఆ తర్వాత టీమిండియా బౌలర్లు విజృంభించి వికెట్లు తీయడంతో భారత జట్టుపై ఒత్తిడి తగ్గింది.ఇంగ్లాండ్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోవడంతో ఓటమి నుంచి తప్పించుకోలేకపోయింది. దీంతో టీమిండియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్ ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది.బ్యాటింగ్ చేస్తోన్న సమయంలో శివమ్ దూబే గాయపడ్డాడు. దీంతో అతని స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా హర్షిత్ రాణాను భారత్ తీసుకుంది.ఇది అతనికి తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నహర్షిత్ రాణా మూడు వికెట్లను పడగొట్టాడు.తొలి ఓవర్ రెండో బంతికే లియామ్ లివింగ్‌స్టోన్ కీలక వికెట్ తీయడంతో మ్యాచ్ అక్కడి నుంచి మలుపు తిరిగింది. హర్షిత్ రాణా కారణంగానే టీమిండియా విజయాన్ని నమోదు చేసింది. అయితే హర్షిత్ రాణాను తీసుకోవడంపై ఇంగ్లాండ్ జట్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.హర్షిత్ రాణా ఎంపిక లైక్ టు రీప్లేస్ మెంట్ కాదని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అభిప్రాయపడ్డాడు. దూబే ఆల్ రౌండర్ అయినప్పటికీ టీమిండియా ఇలా పర్ఫెక్ట్ బౌలర్‌ను ఎంపిక చేయడం సరైంది కాదని జోస్ బట్లర్ వాదిస్తున్నాడు.హర్షిత్ రాణా విషయంలో మ్యాచ్ రిఫరీ మరింత స్పష్టత ఉండాల్సిందని జోస్ బట్లర్ అభిప్రాయపడ్డాడు.కెవిన్ పీటర్సన్ ,మైఖేల్ వాన్ ,అలిస్టర్ కుక్ వంటి ఇంగ్లాండ్ మాజీ ఆటగాళ్లు సైతం టీమిండియా నిర్ణయాన్ని తప్పుపట్టారు.దూబే స్థానంలో హర్షిత్ రాణాను కంకషన్ రీప్లేస్‌మెం ట్‌గా ఎలా అనుమతించారో అర్థం కావడం లేదని వారు కామెంట్స్ చేశారు.అయితే దీనిపై టీమిండియా నుంచి ఎవరూ ఇప్పటి వరకు స్పందించలేదు.

## చరిత్ర సృష్టించిన హర్షిత్ రాణా.. క్రికెట్ చరిత్రలోనే తొలి ప్లేయర్‌గా!



ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ లో ఇప్పుడంతా టీమి ండియా యంగ్ పేసర్ హర్షిత్ రాణా అరంగేట్రంపై తీవ్రంగా చర్చ సాగుతోంది. కంకషన్ సబ్‌స్టిట్యూట్ గా అతడు తుది జట్టులోకి వచ్చిన తీరు విమర్శ లకు దారితీసింది. దీంతో అతడితో పాటు టీమిండి యాపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కంకషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలో సరైన విధానం పాటించలేదంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

**టీ20 ఫార్మాట్ లో తొలి ప్లేయర్ గా**

విమర్శల విషయాన్ని పక్కన పెడితే.. హర్షిత్ రాణా మాత్రం వచ్చీ రాగానే ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుని ప్రపంచంలోనే తొలి ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు. టీమిండియా తరఫున ఈ విధంగా అరంగేట్రం చేసిన తొలి క్రికెటర్‌గా నిలవడంతో పాటు ప్రపంచ క్రికెట్ లో టీ20 ఫార్మాట్ లో ఈ విధంగా ఎంట్రీ ఇచ్చిన తొలి ప్లేయర్ గా ఘనత సాధించాడు.

**ఇప్పటివరకు టెస్ట్, వన్డేల్లోనే..**

ఐసీసీ పూర్తి సభ్యత్వం ఉన్న జట్లలో ఇప్పటివరకు టెస్టు, వన్డే ఫార్మాట్ లోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్ గా ప్లేయర్లు అరంగేట్రం చేశారు.మొత్తంగా ఆరుగురు క్రికెటర్లు చేశారు. ఇక ఇప్పుడు టీ20 ఫార్మాట్ లోనూ హార్షిత్ రాణా కంకషన్ సబ్ స్టిట్యూట్ గా అరంగేట్రం చేయడంతో.. అన్నీ ఫార్మాట్లలోనూ(వన్డే, టెస్ట్, టీ20)కలిపి ఈ విధంగా అరంగేట్రం చేసిన ఏడో క్రికెటర్ గా నిలిచాడు.

**అన్నీ ఫార్మాట్లలో కంకషన్ సబ్ స్టిట్యూట్ గా అరంగేట్రం చేసిన ప్లేయర్ల జాబితా**

బ్రియాన్(%టీతీఋఖఅ వీబసఓఱఅస్త్రఖఅఝఝ%) వర్సెస్ శ్రీలంకపై - హరారె 2020 (టెస్ట్ మ్యాచ్)
నెయిల్ రాక్ వర్సెస్ వెస్టిండీస్ - కింగ్ స్టన్ 2022(వన్డే మ్యాచ్)
ఖాయా జాండో వర్సెస్ బంగ్లాదేశ్ - %+నవఎవతీష్త్రఝ% 2022(టెస్ట్ మ్యాచ్)
మ్యాట్ పార్కింగ్ సన్ వర్సెస్ న్యూజిలాండ్ - లార్డ్ 2022 (టెస్ట్)
కమ్రన్ ఘులామ్ వర్సెస్ న్యూజిలాండ్ - కరాచీ 2023 (వన్డే)
బహీర్ షా వర్సెస్ బంగ్లాదేశ్ - మిర్పూర్ 2023 (టెస్ట్)
హర్షిత్ రాణా వర్సెస్ ఇంగ్లాండ్ - పుణె 2025 (టీ20 మ్యాచ్ )

**విజయంలో కీలక పాత్ర**

ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20 శివమ్ దూబె బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కంకషన్‌కు గురయ్యాడు. దీంతో మ్యాచ్ రిఫరీ నిర్ణయం మేరకు దుబె స్థానంలో హర్షిత్ బౌలింగ్‌కు దిగాడు. ఇంగ్లాండ్ పై మూడు వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

## అందాల కియారా శిల్పం



ఎంఎస్ ధోని సినిమాతో బాలీవుడ్‌తో పాటు దేశం మొత్తం ఒక్కసారిగా పాపులారిటీ సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ. 2016లో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా కియారా అద్వానీకి హీరోయిన్‌గా యూటర్న్‌గా నిలిచింది. అంతకు ముందు వరకు ఇండస్ట్రీలో గుర్తింపు కోసం కింద మీద పడ్డ కియారా అద్వానీ ఒక్కసారిగా స్టార్‌గా మారిపోయింది. బాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లోనూ వరుసగా ఆఫర్లు ఈ అమ్మడికి దక్కాయి. వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ అమ్మడు బాలీవుడ్‌లో టాప్ స్టార్‌గా నిలిచింది.ఏడాదికి రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ అమ్మడు ఇటీవల సంక్రాంతి కానుకగా రామ్ చరణ్‌తో కలిసి 'గేమ్ ఛేంజర్' సినిమాతో వచ్చింది. ఆ సినిమా నిరాశ పరచినా బాలీవుడ్‌లో కియారా అద్వానీ చేస్తున్న సినిమాలు చాలానే ఉన్నాయి. ఈ ఏడాది మరో రెండు మూడు సినిమాలు కియారా అద్వానీ నుంచి ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే మరో రెండు సినిమాలను సైతం ఈమె కమిట్ అయ్యేందుకు కథలు వింటున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి కియారా అద్వానీ టైం నడుస్తోంది. ఫుల్ బిజీగా సినిమాలు చేస్తుంది.ఇంత బిజీగా సినిమాలు చేస్తున్నా సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను రెగ్యులర్‌గా షేర్ చేస్తూనే ఉంటుంది. ఫ్యాషన్ రంగంలోనూ కియారా అద్వానీ రాణిస్తూ ఉంది. హీరోయిన్‌గా అనేక రకాల పాత్రలు ఎలా అయితే వేస్తుందో అలాగే మోడలింగ్‌లోనూ విభిన్నమైన ఔట్ ఫిట్స్‌తో నెటిజన్స్ కన్నుల విందు చేస్తుంది. ఫ్యాషన్ షోల్లో ఈ అమ్మడు పాల్గొన్న సమయంలో ప్రేక్షకులు కళ్లు పెద్దవి చేసుకుని మరీ చూసే విధంగా అందాల ఆరబోత చేస్తుందని మరోసారి నిరూపితం అయ్యింది. తాజాగా బ్లాక్ ఔట్ ఫిట్‌లో కియారా అద్వానీ కెమెరాలకు ఫోజ్ ఇచ్చి సర్‌ప్రైజ్ చేసింది.బ్లాక్ డ్రెస్‌లో క్లీ వేజ్ షో చేస్తూ ఒక శిల్పం మాదిరిగా నిల్చున్న కియారా అద్వానీ అందంకు ఎంతటి వారు అయినా ఫిదా కావాల్సిందే. తాజాగా ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు ఎప్పుడూ వైరల్ అవుతూ ఉన్నాయి. ఈ ఔట్ ఫిట్‌లో మరింత అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగులో ఈమె వరుసగా ఫ్లాప్స్ చవిచూడటంతో మళ్లీ టాలీవుడ్ సినిమా చేస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భరత్ అనే నేను తప్ప హిట్‌గా నిలిచింది, ఆ తర్వాత చేసిన వినయ విధేయ రామ, గేమ్ ఛేంజర్ సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ అమ్మడి జోరు కొనసాగుతోంది.

## సెగలు పుట్టించేలా బ్లాక్ డ్రెస్‌లో అషు పాప



సోషల్ మీడియా గ్లామర్ భామగా పేరు తెచ్చుకున్న అషు రెడ్డి మరోసారి తన అందచందాలతో అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ డ్రెస్ ఫోటోలు సోషల్ మీడియాలో హీట్ పెంచేస్తున్నాయి. ట్రెండీ లుక్‌తో టెర్రస్ మీద దిగిన ఈ ఫోటోల్లో అషు రెడ్డి తన స్టన్నింగ్ లుక్స్‌తో సెగలు పుట్టిస్తోంది. తన ఆకర్షణీయమైన వంపులను హైలెట్ చేస్తూ, బ్లాక్ లిటిల్ డ్రెస్‌లో గ్లామర్‌ను మరింత హైలైట్ చేసింది.అషు రెడ్డి స్టైల్ అంటేనే ఒక ప్రత్యేకమైనదిగా ఉంటుంది. ఆమె ఎప్పటికప్పుడు ట్రెండింగ్ అవుట్‌ఫిట్స్‌తో ఫ్యాషన్ స్టేట్‌మెంట్ సెట్ చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఈ బ్లాక్ బాడికాన్ డ్రెస్ ఆమె గ్లామర్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. స్లీవ్‌లెస్ కట్, సైడ్ స్లిట్స్, బాడీ హగ్గింగ్ డిజైన్ ఈ డ్రెస్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే సింపుల్ మేకప్, కాంపాక్ట్ హైలైట్, అండ్ స్టైలిష్ కర్లీ హెయిర్ లుక్ ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి.ఈ ఫోటోల్లో ఆషు రెడ్డి కాన్ఫిడెంట్ బాడీ లాంగ్వేజ్, స్టన్నింగ్ పోజెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫోటోలకు అదిరిపోయే క్యాప్షన్ కూడా ఇచ్చింది - "క్రేజీ!!" అంటూ హీటెక్కించే ఎమోజీలతో తన మూడ్‌ని రివీల్ చేసింది. ఇప్పటికే ఈ ఫోటోలు వైరల్ అవుతూ, లైక్‌లు, కామెంట్ల వర్షం కురుస్తోంది. అంతేకాదు, ఆషు రెడ్డి ఫిట్‌నెస్‌పై పెట్టుకున్న ఫోకస్ కూడా ఈ ఫోటోల ద్వారా స్పష్టంగా కనిపిస్తోంది.టోన్డ్ బాడీ, సొగసైన ఫిజిక్, కాంప్లిమెంట్ అయ్యే డ్రెస్సింగ్ సెలక్షన్ ఆమెని మరింత స్టైలిష్‌గా చూపిస్తోంది. సాధారణంగా గ్లామర్ షో చేస్తేనే కాదు, దాన్ని స్టైలిష్‌గా ప్రెజెంట్ చేయడంలోనూ ఆషు రెడ్డి ముందు ఉంటుంది. ఇక సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేకున్నా, సోషల్ మీడియా ద్వారా తను క్రేజ్‌ను పెంచుకుంటూ వెళ్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా తన గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ, నెటిజన్లను ఆకర్షిస్తోంది. ఈ తాజా ఫోటోషూట్ చూస్తుంటే, త్వరలోనే ఆషు రెడ్డి మంచి ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనే అభిప్రాయం నెటిజన్లలో వ్యక్తమవుతోంది.

## శ్రీలీల.. ఆ విషయంలో జాగ్రత్త పడాల్సిందేనా?



యంగ్ బ్యూటీ శ్రీలీల.. సినీ ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ మధ్య వరుసగా ఫ్లాప్స్ వచ్చినా ఆమె ఇమేజ్ చెక్కు చెదరలేదనే చెప్పాలి. రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప-2లో కిస్సిక్ సాంగ్ తో మెరిసి ఓ రేంజ్ లో సందడి చేసింది. అందరినీ వేరే లెవెల్ లో మెప్పించింది అమ్మడు.అయితే పెళ్లి సందడి మూవీలో టాలీవుడ్ లోకి వచ్చిన అమ్మడు.. తన అందం చందాలతో మేకర్స్ దృష్టిలో పడింది. మాస్ మహారాజా రవితేజతో ధమాకా మూవీ చేయగా.. రూ.100 కోట్ల హిట్ ఆమె సొంతమైంది. ఆ తర్వాత అవకాశాలు తన్నుకు వచ్చాయి. దీంతో యమా బిజీ గా గడిపింది. కానీ వరుస ఫ్లాప్స్ అందుకుంది.రీసెంట్ గా కిస్సిక్ సాంగ్ తో మళ్ళీ ట్రెండింగ్ లోకి వచ్చేసింది. అదే సమయంలో ఆమె చేతిలో ఇప్పుడు వివిధ ప్రాజెక్టులు ఉన్నాయి. పవన్ కళ్యాణ్.. ఉస్తాద్ భగత్ సింగ్ లో ఆమెనే హీరోయిన్ గా నటిస్తోంది. కానీ ఆ మూవీ షూటింగ్ మళ్ళీ ఎప్పుడు మొదలవుతుందో ఎవరికీ తెలియదు. రీసెంట్ గా స్క్రిప్ట్ లో మార్పులు చేసినట్లు టాక్ వినిపిస్తోంది.దాంతో పాటు నితిన్ రాబిన్ హుడ్ లో నటిస్తుండగా.. త్వరలో ఆ మూవీ రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నా.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. దాంతో పాటు రవితేజతో మరోసారి స్క్రీన్ షేర్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న మాస్ జాతరలో హీరోయిన్ గా నటిస్తోంది.అదే సమయంలో ఇప్పుడు మరో టాక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వరుస ప్రాజెక్టులను లైన్ లో పెడుతున్న శ్రీ లీల.. కాల్షీట్లు అందుబాటులో ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం లేదని అంటున్నారు. చూడకుండా అడ్వాన్సులు అందుకుంటుందని చెబుతున్నారు. దీంతో డేట్స్ విషయంలో క్లాష్ వస్తుందని కామెంట్స్ పెడుతున్నారు.దాని వల్ల మూవీస్ లేటు అవుతున్నాయని చెబుతున్నారు. ఇప్పుడు శ్రీలీల వల్ల మాస్ జాతర కూడా లేట్ అవుతుందని అంటున్నారు. ఇంకా చాలా కాల్ షీట్స్ ఇవ్వాల్సి ఉందని.. కానీ ఏప్రిల్ లో అందుబాటులోకి వస్తుందని చెబుతోందట. దీంతో మరో హీరోయిన్ ను సెలెక్ట్ చేసుకోవాలని మేకర్స్ యోచిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అందుకే కాల్ షీట్స్ విషయంలో జాగ్రత్త పడకపోతే మరిన్ని సినిమాలు చేజారిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. కాబట్టి శ్రీలీల జాగ్రత్త పడాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM